# కరీంనగర్ వార్త

మంగళవారం 7, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## కుంబమేళాను తలపించిన వేములవాడ



2లో..

## రాష్ట్ర బడ్జెట్‌లో అంజన్నకు దక్కని నిధులు

సిఎం 100 కోట్ల హామీ ఏమైనట్లు..?



2 లో..

## కొండగట్టు అంజన్నను

# మరిచారా..?

**మల్యాల, ప్రభాత వార్త:** ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంకు రాష్ట్ర శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో ఈసారి కూడా నిధుల కేటాయింపులో కూడా నిరాశే మిగిలింది. రాష్ట్ర శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో దేవాదాయ శాఖకు 250 కోట్లు కేటాయింపులు జరగగా, అందులో యాద్రాద్రికి 200 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంలో రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన కొండగట్టు అంజన్న ఆలయానికి మాత్రం ఒక్క రూపాయి కూడా కేటాయింపు జరగలేదు. అంజన్న ఆలయ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో ఆంధ్ర పాలకుల చేతిలో దేవుళ్ళు, గుడులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, తమ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎన్నోసార్లు ప్రజా ప్రతినిధులు ప్రకటించారు.

## సింగరేణిలో

# ఉత్పత్తే లక్ష్యం

## ఎన్నికలు ఏప్రిల్ వరకు కలే.?

ఎన్నికల నిర్వహణకు ముందుకు పడని అడుగు..?

హైకోర్టుకు సూచించనున్న ప్రస్తుత బొగ్గు ఉత్పత్తి లక్ష్యం



2 లో..

**రామగిరి, జనవరి06, ప్రభాతవార్త:** సింగరేణిలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని నల్ల బంగారు (సింగరేణి) లోకంలోని కార్మికులు ఎదురుచూస్తున్నారు. అయితే సింగరేణి సంస్థ తెలంగాణలోని 11 జిలాల్లో వ్యాప్తంగా ఉన్న 18 ఉపరితల గనుల్లోని, సుమారుగా 32అండర్ గ్రౌండ్‌ల్లో పనిచేస్తున్న కార్మికలోకం కళ్ళకు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. ఈ ఎదురు చూపులపై గత డిసెంబర్‌లో వార్త పత్రికలో ఓ కథనం ద్వారా చెప్పినట్టు మారో రెండు నెలలు ఏప్రిల్ 10 వరకు సింగరేణిలో గుర్తింపు కార్మిక ఎన్నికలపై సింగరేణి యాజమాన్యం తీసుకునే నిర్ణయంకు కొరకు వేచిచూడాల్సిందేనని విశ్వసనీయ సమాచారం.



కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

2లో..

## ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ జిల్లా అధికారులను ఆదేశించారు.

## మహిళ సంఘాల ఉత్పత్తులను

# ప్రోత్సహించాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మహిళ సంఘాల సభ్యులు ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తులను ప్రోత్సహించి వారికి ఉపాధి అవకాశాలు చూపించాలని అప్పుడే వారు ఆర్థికంగా ఎదుగుదలకు పాటు పడినవారు అవుతారని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు.



2 లో..

# కొండగట్టు అంజన్నను మరిచారా..?

మొదటి పేజీ తరువాయి...

కాగా అంజన్న ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు తరలిస్తుంటారు. జయంతి సందర్భంగా లక్షలాది మంది దీక్షలు స్వీకరించి స్వామివారిని తరిస్తుంటారు. ఎంతో ప్రాముఖ్యం కలిగిన కొండగట్టు ఆలయాన్ని అన్ని విధాల యాదాద్రి తరహాలో అభివృద్ధి చేస్తామని కూడా ప్రకటనలు చేసినప్పటికి హామీలు నేరవేరలేదు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎన్నో ఏళ్ళుగా కాంగ్రెస్, బిజెపి ఆధ్వర్యంలో కూడా నాయకులు ఆందోళన కూడా చేపట్టారు. అయితే సిఎం స్వయంగా కొండగట్టు కు వస్తారని కూడా గతంలో పర్యటన ఖరారై చివరి క్షణంలో వాయిదా పడింది. దీంతో ఎప్పుడైనా సిఎం కేసీఆర్ కొండగట్టు కు వస్తున్నారన్న ప్రచారం సాగడం వల్ల కొండగట్టుకు దశ తిరుగుతుందని భక్తులు నమ్మారు. అదే క్రమంగా కొండగట్టుకు నిధుల వర్షం సిఎం కురిపిస్తారని భావించిన తరుణంలోనే ఇటీవల జగిత్యాల జిల్లా కలెక్టర్ సమూదాయాన్ని ప్రారంభించిన సందర్భంగా సిఎం కేసీఆర్ స్వయానా కొండగట్టు ఆలయానికి 100 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. సిఎం నోట 100 కోట్లు కేటాయిస్తున్నట్లు వచ్చిన హామీతో స్థానిక నాయకులు, భక్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేసి కొండగట్టు ఆలయం అభివృద్ధి చెందుతుందని భావించారు. ఇంత వరకు బాగానే ఉన్నా, సిఎం హామీ బడ్జెట్ సమావేశాల్లో నెరవేరుతుందన్న ఆశలు నిరాశలేనని సోమవారం జరిగిన సమావేశంలో తేలిపోయింది. ఆలయానికి ఈ బడ్జెట్ సమావేశాల్లో 100 కోట్లు ప్రకటిస్తున్నట్లు ప్రస్తావన తో పాటు మంజూరి వచ్చి ఆలయ అభివృద్ధి చెందుతుందన్న భక్తులు నిరాశకు గురయ్యారు. సిఎం స్వయానా నిధులు కేటాయిస్తామని చెప్పినప్పటికి బడ్జెట్‌లో ఈ అంశం లేకపోవడం కూడా భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శాసన సభ చివరి బడ్జెట్ సమావేశాలు కావడం వల్ల ఈసారి కూడా ఆలయానికి నిధులు కేటాయింపు జరగకపోవడం కొండగట్టు అంజన్న పై ఇంతటి నిర్లక్ష్యం వహించడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. 100 కోట్లు కేటాయిస్తామన్న హామీ ఏమైందని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా కొండగట్టు ఆలయానికి ప్రత్యేకించి అధికారిని నియమిస్తూ అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసి సిఎం కేటాయించిన 100 కోట్లను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ ఈనెల 4న కొండగట్టు పై జంక్షన్ వద్ద చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కూడా నాయకులు దీక్షను చేపట్టారు. సిఎం హామీని నెరవేర్చుకోవాలని కూడా ఈ సందర్భంగా వారు ఆలయ ఈవోకు వినతి పత్రం అందజేశారు. ఇంత జరిగిన కూడా కొండగట్టు ఆలయంకు కేటాయిస్తామన్నా నిధులను బడ్జెట్‌లో కేటాయించకపోవడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు.



**నిధులు కేటాయించే వరకు నిరంతర ఆందోళన చేస్తాం..**
**చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**



కొండగట్టు ఆలయ అభివృద్ధికి ఈసారి బడ్జెట్‌లో ప్రభుత్వం గుండుసున్నా పెట్టారని, ఆలయ అభివృద్ధికి స్వయానా సిఎం ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదని, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే నిధులు ఇచ్చేంత వరకు నిరంతర పోరాటం సాగిస్తామని చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. ఆలయాల అభివృద్ధికి ఎంతో పాటు పడుతున్న అని చెబుతున్నప్పటికి అంజన్న దేవాలయం పై చూపుతున్న నిర్లక్ష్యం ఇందుకు నిదర్శనమని, నిధుల కేటాయింపులో అంజన్నకే శఠగోపం పెట్టారని ఆయన విమర్శించారు.

**నిధులు మంజూరు చేయకుంటే అధికార పార్టీ నాయకులను అడ్డుకుంటాం..**
**మండల బిజెపి అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి**



కొండగట్టు ఆలయం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా అంజన్న ను విస్మరించారని మల్యాల మండల బిజెపి అధ్యక్షులు నేరేళ్ళ శ్రవణ్ రెడ్డి విమర్శించారు. కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి సిఎం ప్రకటించిన నిధులను వచ్చే దాకా పోరాడుతామని ఆయన తెలిపారు. నిధులు కేటాయించలేని అధికార పార్టీ నాయకులను బిజెపి ఆధ్వర్యంలో అడ్డుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# సింగరేణిలో ఉత్పత్తే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

దానికి నిదర్శనంగా సింగరేణిలో ప్రస్తుతం అనేక సమస్యలున్నాయి. అందులో ప్రధానంగా ఆర్థిక 22-23,సంవత్సరం నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు చేరుకోలేకా ఇంకా లక్ష్యాలుగానే మిగిలి ఉన్నాయి. ఈక్రమంలో తెలంగాణలోని 11జిలాల్లో విస్తరించి వున్న సింగరేణిలో ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న లక్ష్యం 70మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం, ఈలక్ష్యంలో భాగంగా గడిచిన 10నెలలుగా సుమారుగా 54.10మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని మాత్రమే చేశాయి. ఇంకా గడిచిన నెలల్లోనే సుమారుగా 05.10మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి వెనుకజలో, అదే విధంగా మొత్తం ఆర్థిక 22-23 సంవత్సరంకు 16.04మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి తీయాల్సిందని విశ్వసనీయ సమాచారం. అయితే ఈలక్ష్యం చేరుకోవాలంటే ప్రస్తుతం నిత్యం 2.30లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేయాలని స్వయంగా సీఎండీ శ్రీధర్ సూచిస్తున్నారు. ఈక్రమంలో ప్రతిక్షణం సింగరేణి వ్యాప్తంగా ఉన్న గన్నుల్లో బొగ్గు ఉత్పత్తే లక్ష్యాంగా పని చేయాలని ఆదేశాలు కూడా వస్తున్నాయని విశ్వసనీయంగా కొందరు అధికారుల నుంచి తెలుస్తోంది. ఇలాంటి సమయంలో కార్మిక ఎన్నికలకంటే ముఖ్యం సింగరేణి సంస్థ అనుకున్న లక్ష్యం నెరవేరక తీవ్రస్థాయిలో నష్టం జరుగుతుంది. అదే విధంగా కార్మికుల సంక్షేమం అభివృద్ధిపై ఈ ప్రభావం పడుతుంది. ఈక్రమంలో సింగరేణిలో సంస్థకు కార్మిక గుర్తింపు కన్న సింగరేణి సంస్థకు లాభాలు, సంస్థలోని కార్మికన్నలకు లాభాలు, సంస్థ అభివృద్ధి మాత్రమే ముఖ్యమని సంస్థలోని సీఎండీ నడిమెట్ల శ్రీధర్ భావిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**ఎన్నికల నిర్వహణకు ముందుకు పడని అడుగు.?**

సింగరేణిలో గుర్తింపు కార్మిక ఎన్నికలు పెట్టాలని కార్మిక సంగాల నాయకులు పట్టుబడుతున్నారు. అయితే ఈక్రమంలో గత సంవత్సరం నవంబర్‌లోనే హైకోర్టును కార్మిక సంఘం ఆశ్రయించింది. ఈక్రమంలో సింగరేణిలో ఎన్నికల నిర్వహణపై పరిశీలించి మూడు నెలల్లో ఎన్నికలు (ఫిబ్రవరి 18లోపు.?) నిర్వహించాలని సీఎల్‌సీకి అదే విధంగా సింగరేణి సంస్థకు సూచించింది. అయితే ఈదిశగా ఇప్పటికి ఎలాంటి చర్యలు సాగాలేదని సీఎల్‌సీకి అదే విధంగా సింగరేణి ఎన్నకల నిర్వహణకు ఒక అడుగు కూడా ముందుకు వేయాలేదని కార్మిక సంఘాల్లోంచి వెలువడుతున్న ఆరోపణ. ఒకవేల జరిగి ఉంటే ఇప్పటికే సింగరేణిలో



ఎన్నికల నిర్వహణ పూర్తయి ఏదో ఒక కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా గెలిచి ఉండేది అనేది జగమేరుగు సత్యం.

**హైకోర్టుకు సూచించనున్న ప్రస్తుత బొగ్గు ఉత్పత్తి లక్ష్యం..?**

అయితే సింగరేణి యాజమాన్యం ప్రస్తుతం హైకోర్టుకు పై విధంగా ఆర్థిక 22-23,సంవత్సరంలో గడిచిన 10నెలలో బొగ్గు ఉత్పత్తిలో వెనుకంజలో ఉన్న సుమారుగా 05.10మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంను, అదే విధంగా ఆర్థిక సంవత్సరం లక్ష్యం, అదే విధంగా మొత్తం ఆర్థిక సంవత్సరంకు 16.04 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి తీయాల్సిదేనని, ప్రస్తుతం ఈలక్ష్యం చేరుకోవాలంటే నిత్యం తీయాల్సిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యంను, ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి కాలం ప్రధానంగా సింగరేణి యాజమాన్యం సీఎల్‌సీకి అదే విధంగా హైకోర్టుకు నివేదించి (ఏప్రిల్)రెండునెలల వరకు సమయం అడుగనున్నరని విశ్వసనీయంగా తెలుస్తోంది.

**మొండికేస్తే కార్మికులపై నష్ట భారం..**

సింగరేణిలో ప్రస్తుత పరిస్థితిని గమనించి ఎన్నికల నిర్వహణకు మారో రెండు నెలల (ఏప్రిల్)సమయంను హైకోర్టును అడుగనున్నారు. ఈక్రమంలో సింగరేణిలోని కార్మిక సంఘాలు మాట సంస్థ గడువు మాట వినకుండా ధర్నాలు చేసి ఒత్తిడిని తేస్తే కార్మిక నాయకుల ఒత్తిడితో సంస్థ లక్ష్యం చేరుకోకపోవడం జరిగిందని, అదే విధంగా సంస్థకు వచ్చే లాభాలు రాకుండా, కార్మికులకు వచ్చే లాభాలు రాకుండా పోయాయని, దీంతో సంస్థ అప్పుల్లో కురుకుపోవడంకు ఎన్నికల నిర్వహణకు పట్టుబడుతున్న కార్మిక సంఘాలే కారణమైతవని పలు కార్మిక సంఘాలను బలి చేయడంకు సంస్థ ఆలోచనలో ఉన్నట్లు.? అదే విధంగా ప్రస్తుత ఈపరిస్థితిని పూర్తిగా కార్మికులకు అర్థమయ్యేలా వివరించి వారి నేత్తిమీదనే వారి లాభా,నష్టలను పెట్టాలని సంస్థ భావిస్తున్నట్లు.? విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈక్రమంలో సింగరేణిలో ఎన్నికలు ఏప్రిల్ 10వరకు కలే అనేది జగమేరుగు సత్యం.

## కుంబమేళాను తలపించిన వేములవాడ

మొదటి పేజీ తరువాయి...



**- రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు - స్వామివారిని దర్శించుకున్న లక్షకు పైగా భక్తులు**

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయానికి సోమవారం వచ్చిన వేలాది మంది భక్తులతో వేములవాడ కుంభమేళాను తలపించింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి. ఆలయ ప్రాంగణంలోని పార్కింగ్ ప్రదేశం అంతా వాహనాలతో నిండిపోయింది. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి కోడెమొక్కులు తలనీలాలు సమర్పించుకొని స్వామివారిని క్యూలైన్ల ద్వారా దర్శించుకున్నారు. భక్తుల దర్శనానికి క్యూలైన్ల ద్వారా దాదాపుగా 6 నుండి 8 గంటల సమయం పట్టింది. రాజన్న అనుబంధ ఆలయాలైన బద్దిపోచమ్మ, భీమేశ్వర, నగరేశ్వర ఆలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి. పట్టణంలోని ఆలయ పరిరాల ప్రధాన రోడ్లన్నీ కూడా భక్తులతో నిండిపోయాయి. భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

## ప్రజల ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...

సోమవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ప్రజా వాణిలో అందించిన అర్జీలను పరిశీలన చేసి, సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 55 అర్జీలు రాగా, అందులో 39 అర్జీలు రెవెన్యూ శాఖకు చెందినవి కాగా, మిగిలిన 16 అర్జీలు ఇతర శాఖలకు చెందినవిగా చెప్పారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులున్నారు.

# మహిళ సంఘాల ఉత్పత్తులను ప్రోత్సహించాలి

మొదటి పేజీ తరువాయి...

జగిత్యాల పట్టణంలోని టౌన్ హాల్‌లో నాబార్డు వారి సాధికార మేళా-మహిళా అభ్యున్నతి వైపు ముందడుగు-2023 ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు.జిల్లా స్థాయి ఎస్‌హెచ్‌జి ఎగ్జిబిషన్ మేళాలో వివిధ జిల్లాల నుండి మహిళ సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన,అమ్మకాలు వివిధ జిల్లాలతో పాటు జగిత్యాల జిల్లాల నుండి స్వశక్తి సంఘాల సభ్యురాళ్ల స్టాల్స్ వారు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ మహిళలు వారు నాణ్యమైన ఉత్పత్తులను తయారుచేస్తూ వినియోగదారులకు తక్కువ ధరలకే అందించడం జరుగుతుందని, అలాగే మహిళలు ఇంకా కొత్త రకాల ఉత్పత్తులను, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులను తయారు చేయాలని అన్నారు.వివిధ ఉత్పత్తిదారులను, నిర్వాహకులను అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా మహిళ ఉత్పత్తిదారులకు ప్రశంస పత్రం,జ్ఞాపికలను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో నాబార్డు ఏజియం అనంత్,డిడిఎం మనోహర్‌రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పొన్నం వెంకటరెడ్డి, డిఆర్డీవో పిడి లక్ష్మీనారాయణ, కేడీసిసిబి సీఈవో సత్య నారాయణరావుతో పాటు పలువురు అధికారులు మహిళ సంఘాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.



## బహుజనులకు రాజ్యాధికారం వస్తేనే సామాజిక న్యాయం జరుగుతుంది

**- పెద్దపల్లి బిఎస్పి ఇన్చార్జి బాల కళ్యాణ్ పంజా**

ఎలిగేడు,ప్రభాతవార్త :



దేశ జనాభాలో 95శాతం జనాభా ఉన్న బహుజనులను 15 శాతం ఉన్న అగ్రవర్ణ పార్టీలు అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని రాజ్యాధికారం చేస్తుంటే 95 శాతం ఉన్న బహుజనులకు సామాజిక న్యాయం ఎలా జరుగుతుందని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ బాల కళ్యాణ్ పంజా అన్నారు. సోమవారం ఎలిగేడు మండలంలోని గ్రామాల్లో బహుజనులను కలుస్తూ రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజన రాజ్యాధికారానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా బాల కళ్యాణ్ పంజా మాట్లాడుతూ ఓట్లు మావి సీట్లు మీవా అని కాన్సిరాం నినాదంతో పెద్దపల్లి నియోజకవర్గంలో బహుజనులను చైతన్యం చేస్తామన్నారు.ఎన్నికల ముందు బహుజనులకు మాయమాటలు చెప్పి ఓట్లు వేశాక అధికారంలోకి వచ్చి బహుజన్లపైనే దౌర్జన్యాలు ఆకృత్యాలు చేస్తున్నారని విమర్శించారు.బహుజనులు రాజకీయ చైతన్యం లేక అగ్రవర్ణ పార్టీలకు ఊడిగం చేస్తూ కొంత మంది రాజకీయ పబ్బం గడుపు కుంటున్నారని అలాంటి వారి పట్ల గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని కోరారు. జనాభా ప్రాతి పదికన బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని పెద్దపల్లి నియోజకవర్గంలో నిరాహార దీక్షకు బహుజనులు మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంపల్లి బాబు,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడూరి చంద్రమౌళి,మండల అధ్యక్షుడు మారం సతీష్‌యాదవ్,పూరెల్ల నరేష్‌గౌడ్,ముత్యం కనకయ్య,బివిఎఫ్ జిల్లా కన్వీనర్ బొడ్డు విష్ణు,బివిఎఫ్ మండల కన్వీనర్ ఇరుగురాల సాగర్‌లు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం, కాలుష్య నియంత్రణ సంస్థలపై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఓసిపి 5లో బ్లాస్టింగ్‌లపై సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం, కాలుష్య నియంత్రణ సంస్థలపై రాష్ట్ర హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని నాయకులు మద్దెల దినేష్, రేణికుంట్ల నరేందర్ ఒక ప్రకటనలో తెలి పారు. గోదావరిఖని ప్రాంతంలో ఓసిపి 5 బ్లాస్టింగ్‌లతో విధ్వంసం సృష్టిస్తున్నారని తాము హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. సోమవారం చీఫ్ జస్టిస్ ఫస్ట్ బెంచ్‌లు విచారణ చేపట్టగా ఇందులో సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం, కాలుష్య నియంత్రణ సంస్థల, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ అటాని జనరల్, అడిషనల్ అడ్వకేట్ జనరల్ హాజరయ్యారని తెలిపారు. వారి పట్ల హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేశారని దినేష్ తెలిపారు. మోతాదుకు మించి బ్లాస్టింగ్‌లు చేరయవద్దని సింగరేణి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారని, మార్చి 23వ తేదీకి తుది విచారణ ఉందని దినేష్ పేర్కొన్నారు. కోర్టులో కేసు వేసిన సందర్భంగా స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధురాలి మృతి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఆడెపు జయమ్మ (65) అనే వృద్ధురాలు సోమవారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్తుండగా పక్కన గల అదే గ్రామానికి చెందిన మహమ్మద్ వహీద్ బావిలో పడి మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కొడుకులు, కుమార్తెలు కలరు. కొడుకులు వేరే చోట నివసిస్తున్నందున కుమార్తె అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామ పంచాయతీలో భారీగా నిధులు దుర్వినియోగం జరిగిందని గ్రామస్థులు ఇటీవల డిపివో కు ఫిర్యాదు చేయగా సోమవారం డిఎల్‌పిఓ హరి కిషన్, తిమ్మాపూర్ మండల ఎంపివో కిరణ్ కుమార్‌లు విచారణ కోసం గ్రామ పంచాయతికి వచ్చి ఫిర్యాదు దారుల నుండి వివరాలు సేకరించి బాధ్యులైన సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుని మూడు రోజులలో వివరణ ఇవ్వవలసిందిగా తెలిపారు. అనంతరం బాధ్యులుగా తేలిన వారిపై పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపిటిసి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాట్య మయూరి పురస్కారం అందుకున్న విద్యార్థినీలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలంలోని గుండారం ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీలు ఇ.రాగచంద్రిక, టి.సాహితి, డి.సహస్ర, పి.అక్షితలు నాట్య మయూరి పురస్కారం అందుకున్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి వారి సౌజన్యంతో టాలెంట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా సాంస్కృతిక సమాఖ్య నృత్య సమాఖ్య కళామహోత్సవం 2023లో వీరు పాల్గొన్నారు. నృత్య గురు శ్రీ విష్ణు శ్రీ శారద నృత్య కళాపీఠం సెంటి నరేకాలనీ వారి శిక్షణలో టి.మల్లయ్య ప్రోత్సాహంతో శిక్షణ పొందిన వీరు మంచి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా వీరిని ఎంఇఓ సంపత్ రావు, ఎంపిపి రాచకొండ లక్ష్మి, సర్పంచ్ ఆకుల ఓదెలు, ప్రధానోపాధ్యాయులు జి.గోపాల్, ఎస్ఎంసి చైర్మన్ ఇ.సతీష్, ఉపాధ్యాయులు పి.స్వరూప, ఎం.సత్యనారాయణ, తన్వీర్ సుల్తానా, టి.మల్లయ్య, ఎం.సతీష్, ఓ.లక్ష్మయ్య అభినందించారు.

## జోడో యాత్ర ప్రారంభానికి తరలివెళ్ళిన నాయకులు

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ములుగు జిల్లా మేడారం నుంచి సోమవారం హాథ్ సే హాథ్ జోడో ప్రారంభిస్తున్నందున వీణవంక మండలం నుండి కాంగ్రెస్ నేతలు మహమ్మద్ హుస్సేన్, జున్నుతుల మధుకర్ రెడ్డి లు మేడారంలో రేవంత్ రెడ్డి తదితరులను కలిసి తమ మద్దతును తెలిపారు.

## అంగరంగ వైభవంగా చక్రస్నానం. శ్రీ పుష్పయాగం

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకర పట్నం మండలం లోని కొత్త గట్టుపై గల శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అంగరంగ వైభవంగా మత్స్యగిరీంద్ర స్వామివారికి గుట్టపైన గల కోనేరులో చక్రస్నానం, పుష్పయాగం, నాఖబలి కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోత్స వాల నడుమ దేవాదాయ ధర్మదాయ శాఖ ధర్మకర్తల మండలి చైర్మన్ సాగి మలహల్ రావు, గ్రామ సర్పంచ్ మొకిరాల కిషన్ రావు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు అశేష భక్త జనాల నడుమ ఆలయ ప్రధాన పూజారుల శేషం మురళీధరచార్యులు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోత్స వాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుధాకర్, ధర్మకర్తలు కొరం తిరుపతి రెడ్డి, మాడ తిరుపతి రెడ్డి, కాసు తిరుపతి, ఉమ్మెంతల సుగాణాకర్ రెడ్డి, రామగిరి సునీత, తీగల సంపత్ తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

వెల్గటూర్,ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన ఎండపల్లి మండలంలో ఆదివారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ధర్మారం మండలం ఖిలవనపర్తి గ్రామానికి చెందిన కుందేళ్ల సాయి ప్రకాష్ (24) తన మేనమామ ఇండ్ల స్వామి గుల్లకోట గ్రామం ఇటీవల ముంబాయి నుంచి రావడంతో మృతుడు సాయి ప్రకాష్ మేనమామను కలిసి రాత్రి 11.00 గంటలకు స్వగ్రామానికి వెళ్లే క్రమంలో ఎండపల్లి సమీపంలో 30/3 నంబర్ కల్వర్టు వద్ద అదుపు తప్పి క్రింద పడడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి తండ్రి మల్లేషం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎ.నరేష్ కుమార్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరెంటు కోతలపై ధర్నా

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ఎదురుగా కరెంటు కోతలకు నిరసనగా సోమవారం ధర్నా నిర్వహించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విజయరమణారావు పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 24 గంటలు ఇస్తామన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఐదు గంటలు కూడా త్రీఫేస్ కరెంట్ ఇవ్వడంలేదని అన్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడుపోతుందో తెలియక రైతన్నలు ఉదయం నుండి సాయంత్రం వరకు పడిగాపుల కాయాల్సి వస్తుందని వార్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి మునీర్,ఒరుగంటి కొమురయ్య, మాజీ సర్పంచులు మాదాసి సతీష్,గాజనవేణ సదయ్య,శ్రీపతి మొగిలయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీలు,పొసాల సదానందం,బంగారి రమేష్, కొత్తూరి మొండయ్య,మొగిలి,సదానందం,నాయకులు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రావనవేణ శ్రీనివాస్,ఎండి రహీం ఆషాడం సురేష్, సన్నాయిలెంకం,శివరామకృష్ణ,కలవల శ్యామ్ తదితరులున్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వంట కార్మికులు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వంట చేసే కార్మికుల గౌరవ వేతనం వెయ్యి రూపాయల నుండి ప్రభుత్వం మూడు వేల రూపాయలకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు మధ్యాహ్న భోజన వంట కార్మికులు సోమవారం రోజున మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గత 2008 సంవత్సరం నుండి వంట కార్మికులు అతి తక్కువ గౌరవ వేతనంతో ఎన్నో ఇబ్బందులు పడ్డామని అన్నారు. మూడు వేల రూపాయల గౌరవ వేతన పెంపుకు కృషి చేసిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజనం వంట కార్మికుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షురాలు ఇరుకుల్ల స్వరూప, సరవ్వ, విజయ, లత, అంజవ్వ, పుష్పలత, జ్యోతి, బుచ్చవ్వ, భాగ్య, పద్మ, ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో కార్యక్రమం ప్రారంభం

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ తిరుమల వసంతగంగాధర్‌తో కలిసి వార్డుల్లో పాదయాత్ర చేస్తూ గడపగడపకు గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరు గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర కొనసాగింపుగా రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జోడో యాత్రను మొదలు పెట్టామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల



పనితీరుతో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఇంకా అట్టడుగు స్థాయి చేరుకుంటున్నారన్నారు. అనంతరం మాదాపూర్ కాలనీలో మహ్మద్ అర్షద్ గుండెపోటుతో మృతి చెందగా, ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలా ధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజక వర్గ యువజన అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, నాయకులు భాజన్న, నర్సయ్య, వెంకట్, రిజ్వాన్, అమర్, సత్యనారాయణ, రంజిత్, రాజేష్, విజయ్, శ్రీను, ముజీబిత్ భాస్కర్, అజయ్, నసీర్, మహిళలు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## కరాటే ఛాంపియన్ షిప్‌లో కోరుట్ల విద్యార్థులకు పతకాలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



నర్సంపేట్ పట్టణంలో నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ పోటీల్లో పట్టణానికి చెందిన గ్రీన్‌వుడ్ స్కూల్ 5గురు విద్యార్థులు పాల్గొనగా, కటా విభాగంలో అబ్దుల్ ముజీల్, అబ్దుల్ ముఖీషిత్ గోల్డ్‌మెడల్, వినయ్‌కుమార్, ఉషేద్ అలీఖాన్ సిల్వర్ మెడల్, షైమా మెహరీన్ బ్రౌన్ మెడల్ కైవసం చేసుకున్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను టోర్నమెంట్ ఆర్గనైజర్ రావ శ్రీనుబాబు, టెక్నికల్ డైరెక్టర్ ఆఫ్ ఇండియా బ్లాక్‌బెల్ట్ గణేష్ ముగ్గజె, వర్ల్ కోఆర్డినేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఇండియా బ్లాక్ బెల్ట్ మల్లికార్జున్‌గౌడ్, సంతోష్‌కుమార్, పవన్, ఆకాశ్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అబ్దుల్ మొయిజ్, ప్రిన్సిపాల్ ఉమేరియా సుల్తానా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల గౌరవ వేతనం పెంచుతున్నప్పటి నుండి వేతనాలు పెంచి ఇతర సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు డిమాండ్ చేశారు. స్థానిక సి.ప్రభాకర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల మిడ్‌డే మీల్స్ వర్కర్స్‌కు గత సంవత్సరం అసెంబ్లీ సాక్షిగా గౌరవ వేతనాన్ని రూ. వెయ్యి నుండి రూ. 3వేల వరకు పెంచుతున్నట్లు ప్రకటించి కేవలం జీఓ విడుదల చేశారన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 8న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. అనంతరం ఛలో హైదరాబాద్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునుగూరి హన్మంతు, చెన్నవేని దశరథం, ఎండి.ఉస్మాన్, రజియా, పద్మా, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ప్రోత్సాహం

**కథలాపూర్, ప్రభాతవార్త**



మండలంలోని దుంపేట్ గ్రామంలో బీజేపీ వేములవాడ నియోజకవర్గ నాయకులు, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి యువతకు క్రికెట్ బ్యాట్స్ అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత జాతీయత వాదం వైపు నడిపించాలని, గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని యువకులని ప్రోత్సహించాలన్నారు. యువత క్రీడల్లో ముందు ఉండాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్న ఈ తరుణంలో ప్రతి గ్రామంలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అంబటి పురుషోత్తం, ప్రశాంత్, అనిల్‌రెడ్డి, అరవింద్, షారుఖ్, సంజయ్, మనోజ్, బన్నీ, మిథున్, విష్ణు, శ్రవణ్, గణేష్, ఆనంద్, రుతిక్, నవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రిపోర్టర్ రిజ్వాన్ అంతిమయాత్ర

**కోరుట్ల, ప్రభాతవార్త**



జగిత్యాల జిల్లా కేంద్రంలో కారు అదుపు తప్పి కెనాల్‌లో పడి మేడిపల్లి మండల వార్త రిపోర్టర్ మహమ్మద్ రిజ్వాన్ (35) మృతి చెందాడు. జిల్లా కేంద్రంలోని టీట్ బజార్ ప్రాంతంలోని మజీద్ వద్ద నుండి ర్యాలీగా ఖబరస్తాన్ వరకు వచ్చి అంత్య క్రియలు నిర్వహించారు. చిన్న వయస్సులోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులంతా కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆయన కుటుంబాన్ని జగిత్యాల, కోరుట్ల మండలాల వార్త దినపత్రిక రిపోర్టర్లతో పాటూ పలు పత్రికా రిపోర్టర్లు పరామర్శించి, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రిజ్వాన్‌కు భార్యతో పాటూ ఒక కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాబిషేకం

**చొప్పదండి ప్రభాతవార్త:**

పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో మధ్యాహ్న భోజన కార్మికులు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల జీతం వెయ్యి రూపాయల నుండి మూడువేల రూపాయలు పెంపు చేసినందుకు మధ్యాహ్న భోజన కార్మికులు సంతోషంతో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండలశాఖ అధ్యక్షులు జేరిపోతుల లక్ష్మి, మమత, షైనీ, సింగాసాని లక్ష్మి, రామిల్ల ప్రమీల, షఫీ, వసంత, పద్మ, కళ్యాణి, అబేద, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బడ్జెట్ ప్రజల సకల జనుల బడ్జెట్

**చొప్పదండి ప్రభాతవార్త:**

అసెంబ్లీలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో ఆర్థిక మంత్రి హరీష్‌రావు ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్ ప్రజల సకల జనుల బడ్జెట్‌గా ఉందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. రాజకీయ చరిత్రలో కని విని ఎరుగని రీతిలో సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొనియాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్ 2,90,396 రూపాయల కోట్లు ప్రవేశపెట్టి పెద్దపీట వేసి అభివృద్ధికి అగ్రతాంబూలం తెలంగాణ ప్రభుత్వం వేసిందని అన్నారు ఈబడ్జెట్‌తో ప్రతిపక్షాలకు చెంపపెట్టులా మారిందని అన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాబిషేకం

**రామడుగు ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ముఖ్యమంత్రి కెసిఆర్ నెలకు మూడువేల రూపాయల జీతం పెంచిన సందర్భంగా మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం అధ్యక్షురాలు రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శి, పద్మ, శాంత, సరోజన, పుష్పలత, సత్తెమ్మ, లత, వనిత మదురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే ఛాంపియన్ షిప్‌లో విద్యార్థుల ప్రతిభ

**రామడుగు ప్రభాతవార్త:**



గోజిరాయి తొమ్మిదవ జాతీయస్థాయి కుంపు కరాటే ఛాంపియన్ షిప్ పోటీలో కరీంనగర్ పట్టణంలోని పంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించగా గోపాల్‌రావుపేట లోని అక్షర హైస్కూల్ 10 మంది విద్యార్థులు మొత్తం ఛాంపియన్ షిప్‌ను సాధించారు. ఈ సందర్భంగా చొప్పదండి సిఐ గోపతి రవీందర్ విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ మినుకుల మునీందర్, జపాన్ కరాటే అసోసియేషన్ మాస్టర్ సుంకె రాజు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జోడో పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**రామడుగు ప్రభాతవార్త:**

మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు 7,8 తేదీలలో కరీంనగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి జోడో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. పవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలికల విభాగంలో



స్వాతి, కావ్య, మానస, దివ్య, బాలుర విభాగంలో శ్రీకాంత్, అజయ్, ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు ఎంపిటిసి వంచ మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ రత్నాకర్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మెన్ జీలాల జూడో సంఘం అధ్యక్ష కార్యదర్శులుహర్షం వ్యక్తం చేసినట్లు ఒక ప్రకటనలోతెలిపారు.

జగిత్యాల వార్త

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

## తరలివచ్చిన వేలాది భక్త జనం

వెల్గటూర్,(ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి వెంకటేశ్వర స్వామి ఐదు రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యంత ప్రధాన ఘట్టం స్వామి వారి రథోత్సవం సోమవారం వైభవంగా కనుల పండుగగా ఘనంగా నిర్వహించారు. గుట్ట పైన ఉన్న వెంకటేశ్వర స్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు అమ్మ వార్లను పల్లకిలో కూర్చోబెట్టి భక్త జన సందోహం మధ్య గుట్టపై నుంచి వేద పండితుల మంత్రోచ్ఛారణలు, సన్నాయి మేళాల మధ్య వెంకటేశ్వర స్వామి గోవిందా నామ స్మరణతో గుట్ట క్రిందికి తీసుకవచ్చారు. హోమ కార్యక్రమాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్ని



రకాల పూల మాలలతో అలంకరించిన రథంపై ఆశీనులు గావించారు. భక్తులు స్వామి వారి రథం దగ్గర టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్త జన సందోహం మధ్య గోవిందా నామ స్మరణతో భక్తులు పోటాపోటీగా రథాన్ని ముందుకు లాగుతూ రథోత్సవ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

కొడిమ్యాల,(ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొండాపూర్, గోపాలరావుపేట, శనివారంపేట గ్రామాల్లో రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో ఆశిస్తున్న పురుగులు, తెగుళ్ల యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన సదస్సులను నిర్వహించారు. వరిలో కాండం తొలుచు పురుగు, జింక్ లోపాలను ఎక్కువగా రైతుల పొలాల్లో గమనించారు. మోగి పురుగు నివారణకు కర్టప్ హైడ్రోక్లోరైడ్ ఫోర్ జి గుళికలు 10 కిలోలు ఎకరానికి లేదా కార్బఫ్యురన్ 3 గుళికలు 10 కిలోలు ఎకరానికి వేయాలని లేదా కర్టప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పి మందును రెండు లేదా లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. అలాగే ఇప్పటికే మోగి పురుగు వచ్చిన పొలాల్లో క్వినోలీఫాస్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. జింక్ లోప నివారణకు రెండు గ్రాముల లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ ఉపసర్పంచ్ కొలవపురం రమేష్, శనివారంపేట సర్పంచ్ బందరు ఎల్లవ్వ, గుండు రాజకుమార్, ఏఈవోలు మంజుల, శ్రీలత, గ్రీష్మ, రైతులు రాజిరెడ్డి, రఘుపతిరెడ్డి, శేఖర్, మనోహర్‌రెడ్డి, రమేష్, వెంకటయ్య, పాల్గొన్నారు.

## భాషా సామర్థ్యాలు పెంపొందించాలి

### సెక్టోరల్ అధికారి రాజేష్

బుగ్గారం,(ప్రభాతవార్త :



విద్యార్థుల్లో భాషా సామర్థ్యాలు పెంపొందించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా సెక్టోరల్ అధికారి రాజేష్ పేర్కొన్నారు. సోమవారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి సెక్టోరల్ అధికారి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల భాషా సామర్థ్యాలు పరిశీలిస్తూ వారి ప్రగతిని స్టూడెంట్ ట్రాకర్ ఆఫ్‌లో నమోదు చేయాలన్నారు. ఉపాధ్యాయుల కృషి వలన ఎఫ్ఎల్ఎన్ నిర్వహణలో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఇదే ఉద్యమ స్ఫూర్తితో ఉపాధ్యాయులు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాల గంగాధర్, కార్యదర్శి శ్రీధర్, సిఆర్‌పి పురుషోత్తం, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బిజెపి గెలుపుకోసం కృషిచేయాలి

ధర్మపురి, (ప్రభాతవార్త :



రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారం సాధించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్దిపెల్లి సత్యం అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో సోమవారం బిజెపి పట్టణ కార్యవర్గ సమావేశాన్ని పట్టణ అధ్యక్షుడు బెజ్జారపు లవణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మద్దిపెల్లి సత్యం మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలకు, నాయకులకు పలు సూచనలు అందించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిదేళ్ల పాలన కాలంలో హామీలు ఇచ్చి నెరవేర్చని పథకాల గురించి ఎండగట్టాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి 10 నుండి 25 వరకు స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, అలాగే రాష్ట్రంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిల్లి శ్రీనివాస్, బండారి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, కస్తూరి శరత్, గాలి భాస్కర్, బాకి రాజేష్, మూర్తి, మల్లేష్, పల్లెర్ల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ రథోత్సవం

బుగ్గారం,(ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని స్థానిక ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం దావల్ల పౌర్ణమి మరుసటి రోజున నిర్వహించడం జరుగుతుంది. ఒగ్గు కళాకారుల విన్యాసాలతో డప్పుల చప్పుళ్ల మధ్య శివసత్తుల పూనకాలతో అమ్మవార్లను ఊరేగింపుగా వచ్చి అమ్మవార్లకు బోనాలు, గావు పిల్లలతో మొక్కులు చెల్లించి అనంతరం రథోత్సవం జరుగుతుంది. అంగరంగ వైభవంగా జరిగిన రథోత్సవంలో మండల కేంద్రంలోని అన్ని గ్రామాలతో పాటు వివిధ జిల్లాల ప్రజలు మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 2750 మందికి కంటి పరీక్షలు పూర్తి

### నేడు సీతారాంపూర్‌లో కంటి వెలుగు ప్రారంభం

### మెడికల్ ఆఫీసర్ డా: ధర్మనాయక్

చిగురుమామిడి, (ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో చక్కటి ఫలితాల్ని ఇస్తుంది. ఇందులో భాగంగా చిగురుమామిడి మండలంలో గత జనవరి నెలలో ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం చిగురుమామిడి, చిన్న ముల్కనూర్, పీచుపల్లి గ్రామాల్లో ఇప్పటి వరకు 2750 మందికి కంటి పరీక్షల ప్రక్రియ పూర్తి చేసినట్లు మెడికల్ ఆఫీసర్ డా: ధర్మనాయక్ సోమవారం రోజున విలేకరుల సమావేశంలో తెలిపారు. వీరు మాట్లాడుతూ రీడింగ్ అద్దాలతో బాటు ప్రిస్క్రిప్షన్ అద్దాల కోసం ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టి అందజేస్తున్నట్లు ధర్మనాయక్ తెలుపుతున్నారు. ఇప్పటి వరకు చిన్న ముల్కనూర్, పీచుపల్లి గ్రామాల్లో కంటి వెలుగు శిబిరం ముగిసిందన్నారు. చిగురుమామిడిలో మాత్రం కొనసాగుతుందని, మంగళవారం రోజు నుండి సీతారాంపూర్ గ్రామంలో కూడా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, అయిదు రోజులు బాటు ఈ శిబిరం కొనసాగు తుందన్నారు. కావున ఆయా గ్రామాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ధర్మనాయక్ కోరుతున్నారు. ఈ కంటి వెలుగు కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లతో బాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొంటున్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగంపై వివక్ష

## ప్రభుత్వ సంస్థలు కాపాడాలంటూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ

### కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు

### ప్రధానమంత్రి దిష్టి బొమ్మ దహనం

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగంపై వివక్ష చూపడంతోనే రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షు రాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్ నుండి ఎల్ఐసి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కాపాడుదాం... కాపాడుదాం... ప్రభుత్వ సంస్థలు కాపాడుదాం... మోడీ.... డౌన్... డౌన్ దేశ్‌కి కోన్ కరేగా.... కోన్ కరేగా.... దేశ్‌కి రక్ష హం కరెగా.... హమ్ కరేగా..... అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డుపై బైఠా యించారు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం మాట్లాడుతూ లాభాల్లోని



సంస్థలను మోడీ తన స్నేహితుడు ఆదానీకి కట్టబెడుతున్నారని ఆరోపించారు. పార్లమెంటులో ఆదానీ గురించి చర్చించడానికి సమయం ఇవ్వకపోవడానికి కారణం ఏమిటి అని ప్రశ్నించారు. మోడీ గుజరాత్ సిఎంగా ఉన్నప్పటి నుండి అదానీ వేల కోట్లు సంపాదించారన్నారు. ప్రధాన మంత్రి మోడీ పాలనలో మూడేళ్లలోనే అదానీ 100 బిలియన్ డాలర్లు సంపాదించారని అన్నారు. మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఆదానీ సంపాదనలో ప్రపంచ కుబేరుల్లో 3వ స్థానంలో నిలిచారని అన్నారు. హిడెన్ బర్గ్ నివేదికతో పాలసీదార్లు రెండు రోజుల్లో రూ. 18 వేల కోట్లు నష్టపోయారని అన్నారు. పాలసీదార్లకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పోరాటం చేస్తుందని అన్నారు. పేద రైతులకు రూ. 1000/- కూడా ఆదాయ పన్ను రద్దు చేయని మోడీ ధనికులకు, పెట్టుబడిదారులకు మాత్రం వేలకోట్లు రద్దు చేశారని దుయ్యబట్టారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీ కరణ చేస్తూ, లాభాల్లో ఉన్న ఎల్ఐసిని సైతం అమ్మివేస్తున్నారని విమర్శించారు. పేదవారిని విస్మరించి పెట్టుబడి దారులకు రుణాలు మాఫీ చేస్తున్న మోడీ ప్రభుత్వం గద్దె దిగే వరకు కాంగ్రెస్ పోరాటం చేస్తుంద న్నారు. ప్రజా ఆస్తులు అమ్ముతున్న కేంద్ర ప్రభుత్వం గద్దె దిగిపోవాలని, ఎల్ఐసి పాలసీ దారుల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, కాంగ్రెస్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెప్లి మైనార్టీ సెల్ కార్యదర్శి మొయిజొద్దీన్, సీనియర్ నాయకులు తాటిపర్తి దేవేందర్‌రెడ్డి, గాజుల రాజేందర్, పుప్పాల అశోక్, పులి రాము, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్య క్షులు గుండా మధు, మైనారిటీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్, పట్టణ అధ్యక్షుడు నేహాల్, నక్క జీవన్, రజనీకాంత్, ప్రదీప్ పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

## విద్యార్థులకు అండగా నిలుస్తున్న పుట్టలింగమ్మ ట్రస్టు

### - మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థకలు అండగా పుట్ట లింగమ్మ ట్రస్టు నిలుస్తుందని మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పుట్ట లింగమ్మ ట్రస్టు ఆద్వర ్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జడ్పీచైర్మన్ పుట్ట మధు, మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ ఆదేశాల మేరకు ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి జడ్పీచైర్మన్ పుట్ట మధు ముందుటాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కౌన్సిలర్లు వికె రవి, సీపతి బానయ్య, టిఆర్ఎస్ నాయకులు పాపారావు, అనిల్‌తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### - నాబార్డు డిడిఎం అనంతపాట్నా

మంథని - ప్రభాతవార్త



మహిళలు స్వయం ఉపాధి ద్వార అమలు అవుతున్న పథకాలను సద్విని యోగం చేసుకోవాలని నాబార్డు డిడిఎం అనంత పాట్నా అన్నారు. సోమవారం మంథని మండల కేం ద్రంలో నాబార్డు ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర ్బంగా ఆయన మాట్లాడుతూ నెలరోజుల్లో మగ్గం ద్వార కుట్టు శిక్షణలో శిక్షణపొందే మహిళలు స్వయం ఉపాధిద్వార ఆర్థికంగా స్వయం సంవృద్ధి సాదించవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ కార ్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, ఎపిఎం పద్మ, రజిత, కార్యదర్శి రాజేశ్వర్‌రావు, నాబార్డు ఇంజనీర్ యజ్ఞంభట్ల లక్ష్మిరాజంతో పాటు స్వయం సహాయక బృందాలు మహిళలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అరెల్లి శ్రీనివాస్ గౌడ్ కూతరు 10వ తరగతి విద్యార్థిని జాగృతి మృతి చెందగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం పాఠశాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి

### -మెట్‌పల్లి మర్కాజి ఇంతేజామి ఇస్లామియా కమిటి అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ఉర్దూమీడియం పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మెట్‌పల్లి మర్కాజి ఇంతేజామి ఇస్లామియా కమిటి అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల నూతన భవన నిర్మాణ స్థలాన్ని కమిటి సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నూతన భవన నిర్మాణానికి గత నెల 28న ఎమ్మెల్యే భూమి పూజ చేశారాని గుర్తు చేశారాని కాని ఇప్పటి వరకు అగ్రిమెంట్ ఫైల్ ముందుకు కదల్లేదని తెలిపారు. నూతన భవనం లేకపో వడంతో పాఠశాలలో ఒక పూట కొంతమంది విద్యార్థులకు మరో పూట మరికొంత మంది విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన పరిస్థితి నెలకొందని ఎన్నో రోజులుగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారాని భవన నిర్మాణ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారాని ప్రశ్నించారు. భవన నిర్మాణానికి ఇప్పటికైనా మోక్షం లభిస్తుందా లేదా అని ప్రశ్నించారు. అధికారులు ముస్లిం మైనార్టీల పట్ల ఉన్న వివక్షను వీడనాడి సకాలంలో భవన నిర్మాణా పనులను ప్రారంభిం చాలని లేని పక్షంలో విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా నిరహార దీక్ష చేపడు తామని తెలిపారు. ఈ కార్యక్రమలో కమిటి నాయకులు మహ్మద్ షకీల్, అబ్దుల్ నయిం, హఫీజ్ జాహెద్, మహ్మద్ తోఫెక్, మహ్మత్ తామిజుద్దిన్, అబ్దుల్ జావిద్, మహ్మద్ అజహార్, మహ్మద్ సమీయుద్దిన్, మసూద్ ఆలీ, ముకీం, షాకీర్, అప్రోజ్, అబ్దుల్ కలీం, మహ్మద్‌సోహెల్, పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో నిరుద్యోగ భృతిపై ఊసే లేదా...?

### -బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో నిరుద్యోగ భృతిపై ఎలాంటి ప్రకటన చేయక పోవడం నిరుద్యోగులను మోసం చేయడమేనని బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్ విమర్శించారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతి నిరుదో ్యగికి రూ.3016లు నిరుద్యోగ భృతి ప్రకటిస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో నిరుద్యోగుల ఓట్లు దండుకుని రెండు సార్లు అధికారంలోకి వచ్చి నిరుద్యోగ భృతికి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా మర్చిపోవడంను తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా నిరుద్యోగులు ఆత్మహాత్యలకు పాల్పడుతుంటే రాష్ట్రప్రభుత్వం పైశాచిక ఆనందాన్ని పొందుతుందని ఆగ్రహాం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగులు బిఆర్ఎస్(టిఆర్ఎస్) రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారాని తెలిపారు.

## పంచాయితీ కార్యదర్శి, కంటి వెలుగు వైద్యులకు ఘన సన్మానం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామపంచాయితీని సర్పంచ్‌తో పాటు అన్ని రకాల ముందుకు నడిపిస్తున్న పంచాయితీ కార్యదర్శి హేమలతను సర్పంచ్ ఆకుల రాజగంగు సోమవారం ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామంలో ఆరు రోజుల నుంచి కంటి వెలుగు కార్యక్రమంను విజయవంతం చేసి 831మంది ప్రజలకు కంటి వైద్యం అందించిన మెడికల్ ఆఫీసర్ అంజిత్‌రెడ్డిని, కంటి వైద్య డాక్టర్లు డా.ప్రవీణ్, గంగాధర్, సూపర్‌వైజర్ హేమలత, ఎఎన్ఎంలు సరోజ, భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు శ్రీదేవి, రేఖ, భాగ్యలక్ష్మి, అనూష, అంగన్‌వాడీ టీచర్లు, గంగలక్ష్మి, అర్చన , మహిళ సిఎ కావ్య, కారోబార్ వినోద్, వైద్య సిబ్బందిని శాలువతో సర్పంచ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంట రాజేశ్వర్, ఆకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 7వ రోజుకు చేరిన 9,10వ తరగతుల భాష పండితుల సహాయ నిరాకరణ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పండిత, పిఈటి జెఎసి పిలుపు మేరకు 9,10వ తరగతుల భాష పండితుల సహాయ నిరాకరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖధికారి కార్యాలయం ముందు సోమవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భాష పండితులు మాట్లాడుతూ భాష పండితుల పోస్టులు గత 25సం.ల నుంచి ఎస్‌జిటి వేతనంతో స్కూల్ అసిస్టెంట్ విధులు నిర్వహించడం జరుగుతుంది. భాష పండితుల పోస్టులు అప్‌గ్రేడ్, చేయనందుకు స్కూల్ అసిస్టెంట్ హోద కల్పించకపోవడం వల్ల 9,10వ తరగతుల భాష పండితుల సహాయ నిరాకరణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పండితుల జాబ్ చార్ట్ ప్రకారం 6,7,8తరగతులు మాత్రమే బోధిస్తామని ముఖ్యమంత్రి భాష పండితులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని ప్రభుత్వం స్పందించి భాష పండితులకు స్కూల్ అసిస్టెంట్ హోదా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు అల్లకట్టు సత్యనారాయణ, ఏనుగందుల రాజేంద్ర ప్రసాద్, సుంచు ఆశోక్, జ్ఞానేశ్వర్, వేల్పుల స్వామి, శ్రీణివాస్, భరత్‌కుమార్, స్వామి, ఖాదీర్ నర్సయ్య, నవీన్‌కుమార్, జ్యోతి, రజిని, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మోడి ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేసి ఆదానికి అందజేసిన ఋణాలు

### -ఎగవేతదారులకు అండగా మోడీ
### -కాంగ్రెస్ ధర్నాలో జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి ఎల్ఐసి కార్యాలయం ముందు మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అధ్యక్షతన సోమవారం ఎఐసిసి పిలుపు మేరకు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ ఎల్ఐసి, ఎస్‌బిఐ లాంటి బ్యాంక్‌ల ద్వారా లక్షలకోట్ల ఋణాలు మోడి అదానికి కట్టబెట్టారాని, కోట్లు ఎగవేతదారులకు అండగా నిలుస్తున్నారాని హిండెన్ బర్గ్ నివేదిక వెలువడిన తర్వాత ప్రదాని మోడి అదానికి ఏవిధంగా మద్దతు ఇస్తున్నారో ఎలా ప్రోత్సాహిస్తున్నాడో క్రోని క్యాపిటల్ అంటే విన్నామన్నారు. ఇటీవల ఎల్ఐసి యొక్క నిధులు 77వేల కోట్ల రూ.లను అదానికి షేర్ల రూపంలో కట్టబెట్టారాని అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి వేల కోట్ల రూ.లను ఆదానికి దారాదత్తం చేశారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు అల్లూరి మహేంధర్‌రెడ్డి, ఇల్లెందుల రాజు, నరేష్, బెజ్జారపు శ్రీనివాస్, ఆఫీజ్, క్రాంతి, అల్లూరి సుకుమార్‌రెడ్డి, పుల్ల రాజగౌడ్, షకీల్‌భాయ్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శి, కంటి వెలుగు వైద్యులకు ఘన సన్మానం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామపంచాయితీని సర్పంచ్‌తో పాటు అన్ని రకాల ముందుకు నడిపిస్తున్న పంచాయితీ కార్యదర్శి హేమలతను సర్పంచ్ ఆకుల రాజగంగు సోమవారం ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామంలో ఆరు రోజుల నుంచి కంటి వెలుగు కార్యక్రమంను విజయవంతం చేసి 831మంది ప్రజలకు కంటి వైద్యం అందించిన మెడికల్ ఆఫీసర్ అంజిత్‌రెడ్డిని, కంటి వైద్య డాక్టర్లు డా.ప్రవీణ్, గంగాధర్, సూపర్‌వైజర్ హేమలత, ఎఎన్ఎంలు సరోజ, భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు శ్రీదేవి, రేఖ, భాగ్యలక్ష్మి, అనూష, అంగన్‌వాడీ టీచర్లు, గంగలక్ష్మి, అర్చన , మహిళ సిఎ కావ్య, కారోబార్ వినోద్, వైద్య సిబ్బందిని శాలువతో సర్పంచ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంట రాజేశ్వర్, ఆకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అదానీ షేర్ల పతనంతో ప్రభుత్వ రంగా సంస్థలు నష్టం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



అదాని షేర్ల పతనంతో ప్రభుత్వ రంగా సంస్థలు నష్టపోయిన పెట్టుబడిదారులు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అది శ్రీనివాస్ అన్నారు.ఎఐసిసి పిలుపు మేరుకు దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అది శ్రీనివాస్ అధ్వర్యంలో ఎల్ఐసిసి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి నేతృత్యంలో బిజేపి ప్రభుత్వం అదాని గ్రూప్‌లో ఎల్ఐసిసి,ఎస్‌బిఐ, ప్రభుత్వ రంగ బ్యాంకులను బలవంతంగా పెట్టుబడి పెట్టాల చేసిందని అరోపించారు.39 కోట్ల మంది పాలసి హోల్డర్లు ఎల్ఐసిసి పెట్టుబడిదారులు 33060 కోట్లు నష్టపోవడం జరిగిందన్నారు. భారతీయ బ్యాంకులు అదాని గ్రూప్ సుమార్ 80 కోట్ల బకాయిపడిందని హిండెన్ బర్గ్ రీసెర్చ్ రిపోర్ట్ ద్వారా స్పష్ట మైందన్నారు.అస్ట్రేలియాలోని బోగ్గ గనులను ఎక్కువ ధరకు అమ్మే ప్రయాత్నం చేసినారని అన్నారు. ఎయిర్‌పోర్టు నిర్వహణ బాధ్యతలను అనుభవం ఉన్న వారికి రెండు కంటే ఎక్కువగా ఇవ్వరాని నీతి అయోగ్ ఫైనాన్స్ కమిషన్ వారు చెప్పిన అనుభవం లేక పోయిన ముంబాయి త్రివేంద్రం లాంటి అరు ఎయిర్‌పోర్ట్ నిర్వహణ బాధ్యతలను అదాని కట్టబెట్టాడం జరిగిందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగుల సత్యానారయణ, పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, జడ్పిటిసి నాగం కుమార్,కదిరే రాజు, ఆకునూరి బాల్ రాజ్, జగన్‌మోహ్మాన్, కాముని వనిత, సూర దేవరాజ్, ప్రవిణ్, బాలరెడ్డి,ఫీరోజ్ పాషా, కనకయ్య, రామస్వామి, వెంకన్న రమణారెడ్డి, వకులా భారణం, శ్రీనివాస్, మునిగెల రాజు, శేఖర్,బాలు, భారత్, తిరుపతి, శ్రీకాంత్, రవి ,పర్శరాములు ,రాజశేకర్, గడ్డం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.




## రక్షణ కోసం కుంగ్ పూ నేర్చుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

మహిళ విద్యార్థుల స్వీయ రక్షణ కోసం కుంగ్ పూ నేర్చుకోవాలని జిల్లా



ఎస్పి అఖిల్ మహజన్ అన్నారు.కరీంనగర్ టిఎన్‌జివో హాల్ జరిగిన జాతీయ స్థాయి పోటిలకు స్పార్క్ కుంగ్ ఆకాడమి మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ అధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్ధిని విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి అఖిల్ మహజన్ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో, కరాటే,కుంగ్ పూ రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్‌మైండ్ స్కూల్ ఇంచార్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హాత్‌సేహాత్ జోడో యాత్ర ఉద్దేశ్యాలు ఇంటింటికి చేరవేత

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్రకు అనుసంధానంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి 'హాత్‌సేహాత్ జోడో యాత్ర'ను సమ్మక్క సారలమ్మ వనదేవతల ఆశీర్వాదం తీసుకొని సోమవారం ములుగు నియోజకవర్గం పస్రా నుండి ప్రారంభింస్తున్నందున వారికి సంఘీభావంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యాత్ర ముఖ్య ఉద్దేశ్యాలను, కాంగ్రెస్ పాలనను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ, గూడెపు ఓదెలు, కళ్ళెం తిరుపతిరెడ్డి, మంకు ఐలయ్య, మర్రి వీరారెడ్డి, కిషన్‌రెడ్డి, సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, భోగం సాయిరాం, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ది శివ, పసునూటి శ్రీకాంత్, గుండారపు సాయి, భోగం శ్యామ్, జిల్లేల సందీప్‌రెడ్డి, వెంకటేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోరు ముద్ద కార్యక్రమం ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని వెంకంపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గోరుముద్ద కార్యక్రమం సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గోరుముద్ద కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ 35 వేల రుపాయల తన వంతు సహాయం అందజేయడం ఎంతో సంతోషకరం అన్నారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంతో అన్ని మౌళిక వసతులను కల్పించడం జరుగుతుందని అన్నారు.ప్రతి సంవత్సరం విద్యార్థులకు గోరుముద్ద కార్యక్రమం ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు.విద్యార్థులు 10 జిపిఎ సాధించి తల్లిదండ్రుల,ఉపాధ్యాయిల పేరు తీసుకరావాలని అన్నారు.ఎస్ఎంసి చైర్మన్ కమలాకర్, కొక్కుల నర్సయ్య, లింగంపల్లి దేవయ్య, పోలాస మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేస్తున్న రాష్ట్రాలకు కేంద్ర ప్రభ్వుతం ఆంక్షలతో అడ్డుకో వద్దు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పాత విదానం అమలు చేస్తున్న రాష్ట్రలకు తోడ్పాటు ఇవ్వాల్సిన కేంద్రం ఆంక్షలతో ఆడ్డుకోవడం సరికాదని టిటియు జిల్లా అధ్యక్షుడు కొండికొప్పుల రవి అన్నారు.సోమవారం నిర్వహించిన సమావేశంలో టిటియు జిల్లా అధ్యక్షుడు రవి మాట్లాడుతూ సిపిఎస్ విధానం స్వచ్ఛందంగా వైదోలగటానికి రాష్ట్రాలకు అవకాశం ఇస్తున్నం అంటునే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ఆర్‌బిఐ.పిఎఫ్ఆర్‌డిఎ సంస్థలతో తమ అనుకుల ముఖ్యమంత్రులతో సిపిఎస్ రద్దు వల్ల రాష్ట్రలు దేశం దివాల తీస్తాయంటు అబద్దాఉ పలికించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రలపై బ్లాక్ మెయిలింగ్ ధోరణితో వ్యవహరించడం సమంజసం కాదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం పిఎఫ్ఆర్‌డిఏ చట్టాం చేయవద్దని రద్దు చేస్తున్న రాష్ట్రాలకు అడ్డుపుల్ల వేసునందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తడుకల సురేష్, నాయకులు బంటు బాలకిషన్, సుధాకర్ రెడ్డి, నరేందర్, గోక యాదగిరి చిరంజీవిలు తదితరులు పాల్గొన్నారు.

## భట్టుపల్లి నుండి కాటారం వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించండి

**- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త



మంథని మండలం భట్టుపల్లి గ్రామం నుండి కాటారం వరకు ప్రధానరహాదారి పూర్తిగా ధ్వంసమై ప్రమాదంగా ఉందని ఇసుకలారీలు అధిక లోడుతో తిరుగుతుండటంతో రోడ్డు పూర్తిగా కుంగిపోయిందని ఈ రోడ్డు మరమ్మత్తులకు వెంటనే నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వినతిపత్రం అందించారు. భట్టుపల్లి నుండి కాటారం వరకు ఉన్న 25కిలోమీటర్ల రోడ్డుపై నుండి అధిక లోడ్డుతో వేలాది ఇసుక లారీలు హైదరాబాద్‌కు ఇతర ప్రాంతాలకు తరలిపోతుండటంతో ఇక్కడి రోడ్డుపూర్తిగా ధ్వంసమై పోయిందన్నారు. ఇసుక మాఫియాద్వార మంథని ప్రాంతంలో పసిపిల్లలనుండి పెద్దవారి వరకు చాలామంది ప్రాణాలు పోయాయని ఆయన పేర్కొన్నారు. భట్టుపల్లి నుండి కాటారం వరకు రోడ్డును నిర్మించి ఇరువైపుల డ్రైనేజీ సౌకర్యం ఏర్పాటు చేయాలని వరంగల్-హైదరాబాద్ రోడ్డు మాదిరిగా ఈ రోడ్డును ఆధునిక టెక్నాలజీ ద్వార నిర్మాణం చేయాలని ఆయన మంత్రిని కోరారు. అదేవిధంగా మంథని నియోజకవర్గంలోని పాలకుర్తి మండలంలోని కన్నాల గ్రామం(బొడగుట్టపల్లి) వద్ద ఉన్న రైలే ్వ ట్రాక్ నుండి రాఘవాపూర్ రైల్వేస్టేషన్‌మీదుగా చాలా రైలులు వెళ్లటంతో ప్రతి 10నిముషాలకు రైల్వేగేట్లు పడుతుండటంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఇక్కడ ఆర్‌యుబి వంతెన నిర్మాణం కోసం నిదులు మంజూరుచేయాలని ఆయన కోరారు.

## విద్యారంగంపై చిన్న చూపు

**టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగంకు అరకొర కేటాయించడం జరిగిందని టిపిటిఎఫ జిల్లా అధ్యక్షుడు దోర్నల భూపాల్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 2023,2024 బడ్జెట్‌లో 6.57శాతం నిధులు మాత్రమే కేటాయించడం విద్యని చిన్న చూపు చూడటమే అవుతుందని అన్నారు.ఉమ్మడి అంద్రప్రదేశ్‌లో 16శాతం కేటాయించబడిన నిధులు తెలంగాణ అవిర్భావం ముందు 10శాతం ఒక్కో శాతం తగ్గిస్తూ 6.7 శాతం నుండి 6.2 మాత్రమే కేటాయించారు అన్నారు.డిల్లి ప్రభుత్వం కేటాయించిన విధంగా బడ్జెట్‌లో 25శాతం నిధులు విద్యాకు కేటాయించాలని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కరాటే విద్యను ప్రవేశపెట్టడం పట్ల సిఎంకు కృతజ్ఞతలు

మంథని - ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో కరాటేవిద్యను ప్రవేశపెట్టడం పట్ల బాలికలు ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని పెద్దపల్లి జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు పురం వెంకటేశం,ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, కావేటి సమ్మయ్య ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జనవరి 24 జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవటంతో కరాటే శిక్షకులకు ఉపాధికల్పించినట్లయిందని వారు పేర్కొన్నారు. రాణిలక్ష్మిబాయి ఆత్మరక్ష పరిష్కారం పేరుతో ఈ శిక్షణ కేవలం నెలరోజుల వరకే కాకుండా విద్యాసంవత్సరం మొత్తం ఉండేవిధంగా చూడాలని వారు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కరాటే శిక్షణను ఏర్పాటుచేయుటకు సహాకరించిన విద్యాశాఖమంత్రి సబితాఇంద్రారెడ్డి, క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, సమగ్ర శిక్ష డైరక్టర్ దేవసేనకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా పోచమ్మ జాతర-రథోత్సవం

**బుగ్గారంలో అమ్మవారి జాతరకు పోటెత్తిన జనం**

**భక్తులను ఆకట్టుకున్న డప్పుల చప్పుళ్లు,**

**ఒగ్గు కళాకారుల విన్యాసాలు,దావతోల్ల ఆటలు**

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం శ్రీ ముత్యాల పోచమ్మ-నల్ల పోచమ్మల జాతర, రథోత్సవం అంగరంగ వైభవోపేతంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుండి భక్తుల అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ముత్యాల పోచమ్మ-నల్ల పోచమ్మలకు నైవేద్యంగా భోనాలు సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ దసర్తి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతర మహోత్సవంలో బుగ్గారం డప్పు కళాకారుల ఆటలు, ఒగ్గు కళాకారుల విన్యాసాలు, దావతోళ్ల పాటలు, ఆటలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ వారంతా జాతర విజయవంతానికి గత కొన్ని రోజులుగా కృషి చేశారు. హమాలి సంఘం వారు ఉచిత సేవలు అందించి భక్తులకు శుచి- రుచికరమైన భోజనాలు వండి, స్వయంగా వారే వడ్డించారు. బుగ్గారం ఎస్సై తీగల అశోక్ ప్రత్యక్ష పర్య వేక్షణలో ఎస్సై లక్ష్మినారాయణతో పాటు పలువురు పోలీస్ కానిస్టేబుళ్లు, సిబ్బంది, మహిళా పోలీసులు తగిన విధంగా బందోబస్తు నిర్వహించి, జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విశేష కృషి చేశారు. సమయసూర్తితో వ్యవహరించి జాతరలో ఎలాంటి తొక్కిసలాట, ఇతర అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగు జాగ్రత్తలు చేపట్టారు. బుగ్గారం జెడ్పిటిసి బాదినేని రాజేందర్, ఎంపిపి బాదినేని రాజమణి, వైస్ ఎంపిపి జోగినిపల్లి సుచెందర్, సర్పంచ్ మూల సుమలత-శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ నగునూరి రామకృష్ణగౌడ్, వార్డ్ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి, విడిసి కోర్ కమిటీ చైర్మన్ అయిన తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు, శివదీక్షా స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు 24 గంటల కరెంటు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కాంగ్రెస్ నాయకులు సబ్ స్టేసన్ ముట్టడి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వాలని విద్యుత్ చార్జీలు తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓదెల సబ్ స్టేషన్ సోమవారం ముట్టడించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అలాగే పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ముట్టడించామన్నారు. సిఎం కేసీఆర్ ఎన్నికల ముందు రైతులకు 24 గంటల కరెంటు ఇస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ ఇప్పుడు హామీని నిర్వహించడం లేదని మండిపడ్డారు. రైతులు పగలు, రాత్రి అని తేదా లేకుండా కరెంటు ఎప్పుడు ఇస్తారో తెలియకుండా చేస్తున్నారని రైతులు పొలాల వద్దనే పడిగాపులు కాస్తున్నారని ఓదెల సబ్ స్టేషన్ ముందు కౌలు రైతులు అప్పని దుర్గయ్య మొక్కజొన్న వేయగా ఆ మొక్కజొన్నకు కరెంటు సరిగా ఈయక నీరు లేక అల్లిపోయి ఎండిపోయే పరిస్థితి కనబడుతుందని, విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ స్థానికంగా ఉన్న బిఆర్ఎస్ నాయకులకు విద్యుత్ కోత పరిస్థితి కనబడడం లేదా ఇప్పుడే ఈ పరిస్థితి ఉంటే రానున్న రోజుల్లో రైతులు వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని తక్షణవే ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, నాయకులు ఆవుల ముత్తయ్య, అంబాల కొమురయ్య, సర్పంచ్ అంకం రమేష్, మాజీ ఎంపిటిసి బోడకుంట శంకర్, ఆళ్ళ సుమన్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, పుప్పాల శంకర్, మాజీ సర్పంచ్ రాజు రెడ్డి, రజనీకాంత్, కసిరెడ్డి మహేందర్ రెడ్డి, గోపతి సదానందం, ఉప సర్పంచ్ గూగులోతు సతీష్, నరేష్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యుడు అనారోగ్యంతో మృతి

**-ఆర్థిక సాయం అందించి అండగా నిలిచిన క్లబ్ సభ్యులు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యుడు దూడ రాజు(28) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి రూ.90వేల నిధులను ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు సోమవారం అందజేసి అండగా నిలిచారు. కాగా సహచర సభ్యుడు దూడ రాజు రక్త కణాలు తగ్గి మృతి చెందగా భార్య పూజ(24), ఇద్దరు పిల్లలు త్రిజల్(4), అద్విత(1) అప్పుల సమస్యలతో బాధపడుతుండగా చలించిపోయిన ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు తోటి సభ్యుడి కుటుంబానికి అండగా నిలవాలని భావించి కొన్ని నిధులు సమకూర్చి మరికొన్ని నిధులు గ్రామస్థుల నుండి సేకరించి మొత్తం 90వేల నిధులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బందెల నరేష్, వేములవాడ దేవరాజం, మోతె రమేష్, కుందేళ్ళ రాజేష్, నిమ్మల ఆశోక్, మోతె రవి, రమేష్, పాల్గొన్నారు.

## బదిలీలు, పదోన్నతులు కల్పించాలని భాషా పండితులు పీఈటీల నిరసన

జమ్మికుంట, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదీలల ప్రక్రియలో తమకు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ భాషా పండితులు, పీఈటిలు సోమవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు. పండితులు, పీఈటిల జేఏసి పిలుపు మేరకు స్థానిక ఎంఆర్‌సి( మండల రిసోర్స్ సెంటర్ జమ్మికుంట) వద్ద నిరసన చేపట్టి అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో గత 25 ఏళ్ళుగా భాషా పండితులు, పీఈటిలు పదోన్నతులు లేకుండానే పదవి విరమణ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసి నాయకులు నెరువట్ల చైతన్య కృష్ణ, మండల జేఏసి నాయకులు మంగళపల్లి సంపత్, కాపాటి మల్లయ్య, కటంగూరి కరుణాకర్ రెడ్డి, భాషబోయిన ఐలయ్య, చిరుత శ్రీనివాస్, మర్రి అవినాష్, ఇస్లావత్ సునీత, నజీమా, రేష్మ, జగ్మాల్, ఎస్. శ్రీనివాస్, రేణుక, సుజాత, శేఖర్, అశోక్, సుజాత, శోభ, కౌసల్య, కాళిదాస్, వసంత నాయక్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మూగబోయిన ప్రజా గొంతుక

**-- ప్రజా కళాకారుడికి కన్నీటి వీడ్కోలు**

**-- కళాకారులు అంబాల ప్రభాకర్, రామంచ భరత్**

జమ్మికుంట, ప్రభాత వార్త:



ప్రజాగొంతుక మూగబోయిందని, మొలుగూరి సాంబన్న ఆకస్మిక మృతి కళారంగానికి తీరని లోటని జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్(ప్రభు), ద్రావిడ సాంస్కృతిక కళామండలి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్ లుఅన్నారు. ప్రజా గాయకుడు కళాకారుడు సాంబన్నకు బంధుమిత్రులు, ఆత్మీయులు అశ్రునయనాల మధ్య కన్నీటి వీడ్కోలు పలికారు. భారత నాస్తిక సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలన కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలోనే కాకుండా అనేక సామాజిక విప్లవోద్యమాల్లో కీలక పాత్ర పోషించి తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం కాలికి గజ్జ కట్టి గోసి గింగడేసి పల్లె పల్లెకు తిరిగి ప్రజలను పోగు చేసి ప్రజల్లో చైతన్యం నింపి గలమెత్తి గర్జించిన ప్రజాగొంతుక మొలుగూరి సాంబన్న మృతి చాలా బాధకరమని కన్నీటితో నివాళులు అర్పించారు. ప్రజా వాగ్గేయకారుడు మొలుగూరి సాంబన్న సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందడంతో కళా రంగానికి తీరని శోకం మిగిలిందన్నారు. మొలుగూరి సాంబన్నకు ద్రావిడ సాంస్కృతిక కళా మండలి తరపున ఉద్యమ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్(ప్రభు) హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం విప్లవ రచయితల సంఘం నాయకులు ఇమ్మడి సంపత్ కుమార్, ద్రావిడ కళామండలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మారముల్లా ఆనందం, గాయకులు సంపత్, హమాలీ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్, బహుజన నాయకులు వేల్పుల రత్నం, కళాకారులు పుల్ల శ్రావణ్, పుల్ల వెంకన్న, వేల్పుల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హరితనగర్‌లో భూ బకాసురులు

**-- రెచ్చిపోతున్న రియల్ మాఫియా**

జమ్మికుంట, ప్రభాత వార్త:




జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు హరిత నగర్‌లో భూ బకాసురులు రెచ్చిపోతున్నారు. రోడ్లను సైతం అక్రమిస్తూ ప్రజలను భయ బ్రాంతులకు గురిచేస్తున్నారు. 20వ వార్డులోని హరిత నగర్‌లో సర్వే నెంబర్ 635/2 లోని 658 గజాల ముందు తూర్పు రోడ్డును గత 18 సంవత్సరాలుగా ఆ ప్రాంత ప్రజలు వినియోగిస్తున్నారు. గతంలో కొంత మంది కబ్జా చేస్తే విషయం తెలిసి కాలనీ వాసులు చైర్మన్ కి, కమీషనర్ కి ఫిర్యాదు చేయగా వారు వెంటనే టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రదీప్ ని పంపి అట్టి కబ్జా చేసిన రోడ్డును తిరిగి యాదస్థితికి తీసుకు రావడం జరిగింది. అయితే మళ్లీ ఈ మధ్యలో కొంత మంది రియల్ ఎస్టేట్ చేసే వ్యక్తులు తిరిగి రోడ్డును కబ్జా చేస్తే కాలనీ వాసులు తిరిగి అడ్డుకుని నుండి పంపించి వేసే క్రమంలో కాలనీ వాసులను భయబ్రాంతులకు గురి చేశారు. దీనిపై హరిత నగర్ కాలనీ వాసులు మున్సిపల్ కమీషనర్‌కి, చైర్మన్ కి జమ్మికుంట పట్టణ సిఐ కి ఫిర్యాదు చేశారు. ఇలాంటి రోడ్డు కబ్జాలను చేసే వారిని అరికట్టి అటువంటి వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తెలుసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## విషాదం చెలరేపిన యువకుని మృతి

మల్యాల, ప్రభాత వార్త:



ఆ యువకుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నా... సొంత ఇల్లు లేదు, ఇంతలో అనారోగ్యం తోడైంది. ఆసుపత్రులు తిరిగి చివరికి ప్రాణాలు కూడా పోయాయి. మృత దేహాన్ని ఇంటికి తరలించగా అద్దెకు ఇచ్చిన వారు నిరాకరించడంతో, చివరి మజిలికి చివరికి పూరి బస్టాండ్ దిక్కు అయింది. మల్యాల మండల కేంద్రానికి చెందిన మోచి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ఓటరికాడి శేఖర్(40) యువకుడు గత 25 రోజులుగా తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఆసుపత్రి అంబులెన్స్ లో మృతదేహాన్ని మల్యాలలో ఉంటున్న ఇంటికి పంపించగా అక్కడ నిరాకరించడంతో గత్యంతరం లేక అంబులెన్స్ సిబ్బంది బస్టాండ్ ఆవరణలో విడిచిపెట్టి వెళ్ళారు. పేదరికంతో చెప్పులు కుడుతూ జీవనం సాగిస్తున్న శేఖర్ అనారోగ్యం పాలై మృతి చెందడంతో కుటుంబం వీధిపాలు కాగా, విషయం తెలుసుకున్న స్థానిక జాగృతి నాయకులు కొక్కుల రాజు, మల్యాల ఎంపిటిసి రాచర్ల రమేష్‌తో పాటు స్థానికులు మృతదేహాన్ని అంత్యక్రియలకు ఏర్పాట్లు జరిపించారు. కాగా శేఖర్ కి భార్యతో పాటు చిన్నారులైన బాబు, పాప ఉన్నారు. పేదరికం అనుభవిస్తున్న శేఖర్‌కు సొంతిల్లు లేక అష్టకష్టాలు పడ్డారని, చివరి మజిలీకి కూడా కష్టం తప్ప లేదని వీరి కుటుంబానికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేసి ఆదుకోవాలని ఎంపిటిసి రమేష్, నాయకులు రాజు ప్రభుత్వంను కోరారు.

# బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను తరిమికొట్టండి

**- కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టండి - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ పిలుపు**

**- గోదావరిఖనిలో ఘనంగా హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర ప్రారంభం**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాలను ఎండ గడుతూ.. కాంగ్రెస్ పార్టీకి పట్టం గట్టాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు గోదావరిఖని పట్టణంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం నాడు 31, 50వ డివిజన్లలో ఈ కార్యక్రమం కొనసాగింది. ప్రధాన చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, అమరవీరుల స్థూపానికి నమస్కరించి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలను దేశంలో మత చిచ్చులు రగిలిస్తూ అమాయక ప్రజలపై దాడులు జరిగేందుకు బిజెపి కారణమవుతుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రైవేటైజేషన్ పేరుతో దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని అమ్ముతుందని ఆయన ఆరోపించారు. ఈ సంస్థల్లో ఇందిరా గాంధీ జాతీయకరణ చేసిన నాటి నుంచి లక్షల కోట్ల రూపాయలు అర్జించిన టెలికాం, లైఫ్ ఇన్సూరెన్స్ లాంటి ఎన్నో లాభాల బాటలో ఉన్న సంస్థలను నరేంద్ర మోడీ ఆయన మిత్రులైన అదానీ, అంబానీలకు కారు చౌకగా కట్టబెడుతూ దేశ సంపదను కొల్లగొడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలు ఇప్పటికైనా మేలు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే దేశంలోని బొగ్గు ఉత్పాదక సంస్థల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూ ఏ ఏటికి ఆ ఏడు ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ వేలాది కోట్ల రూపాయలు లాభాలు గడిస్తున్న సింగరేణి సంస్థను నరేంద్ర మోడీ బహిరంగ వేలానికి పెట్టారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మిక వర్గం ఇప్పటికైనా ఆలోచించి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని కూల్చివేసి ఇంటికి పంపాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో వరాల జల్లులు కురిపించిన కెసిఆర్ ప్రజలకు ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా తన కుటుంబ పాలనను కొనసాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి అన్న హామీలు సిఎం కెసిఆర్ మరిచిపోయారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చీకటి ఒప్పందాలు చేసుకొని ప్రజలను పిచ్చోళ్లను చేస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు. కెసిఆర్ పాలనంతా ఫాం హౌస్‌లోనే నడవటం ప్రజలు గమనించాలని, ఆయన బిడ్డ లిక్కర్ స్కాంలో ఇరుక్కుపోయి దేశంలో తెలంగాణ రాష్ట్రానికి అప్రఖ్యాతి తెచ్చి పెట్టిందని ఆయన అన్నారు. దళిత బంధు లాంటి ఆకర్షణీయ పథకాలు ప్రవేశ పెట్టి అధికారంలోకి వస్తామనుకుంటున్న కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. గోదావరిఖని చౌరస్తాలో అట్టహాసంగా ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గోదావరిఖని పట్టణంలోని లక్ష్మినగర్, శివాజీనగర్, పోచమ్మ గుడి ఏరియా, మేదర్‌బస్తీ తదితర ప్రాంతాలతోపాటు వ్యాపార, వాణిజ్య వర్గాలకు చెందిన వర్తకులను రాజ్‌ఠాకూర్ స్వయంగా కలిసి ఆలింగనం చేసుకున్నారు. ఆయన వెంట ఆయన సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్ కూడా మహిళలకు అభివాదం చేశారు. కార్మికుల్లో, వివిధ రకాల ప్రజల్లో ఈ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, ఎం.రవికుమార్, ముస్తాఫా, గాదం విజయానంద్, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, బొమ్మక రాజేష్, గట్ల రాజేష్, తాళ్లపల్లి యుగేంధర్, పంజా శ్రీనివాస్, మారెల్లి రాజిరెడ్డి, చుక్కల శ్రీనివాస్, నజీమొద్దిన్, ఉమ్మెత్తుల దేవేందర్ రెడ్డి, రమణా రావు, తిప్పారపు శ్రీనివాస్, కె.వెంకట్ రెడ్డి, మహమ్మద్, ఆసిఫ్ పాషా, హరిప్రసాద్, స్వప్న, కౌటం సతీష్, ఎంచర్ల మహేష్, దాసరి విజయ్, పీక అరుణ్, ఉదయ్, దూళికట్ట సతీష్, గాదె సుధాకర్, కుడిదుల శివతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి

**- ప్రాజెక్టుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి**

**- పాదయాత్రలో సునీల్‌రెడ్డి**



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలో ప్రజలకు, రైతులకు ఉపయోగపడే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును ప్రభుత్వం త్వరితగతిన పూర్తిచేయాలని అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు తో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజాచైతన్యయాత్రలో భాగంగా రెండవరోజు ఆయన కాళేశ్వరం, కన్నెపల్లి, బీర్‌సాగర్ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలువురికి కలుసుకుని వారి సమస్యలను ఆలకించారు. ఈసందర్భంగా ఆయన మాటా ్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ ్వరం ప్రాజెక్టులోని కీలకమైన కనె ్నపల్లి పంప్‌హౌజ్ నిర్మాణం కోసం కన్నెపల్లి గ్రామంలో రైతులు తమ విలువైన భూములన ప్రభుత్వానికి అప్పగించారని ప్రభుత్వం ఎకరానికి రూ.5లక్షలు ఇచ్చి విలువైన భూములు తీసుకున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేసు ్తన్నారని ఆయన అన్నారు. కాటారం, మహదేవపూర్, మల్హర్, మహాముత్తారం మండలాల్లో 40వేల ఎకరాలకు సాగునీరు అందించటానికి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో చిన్నకాళేశ్వరం ఎత్తిపోతల పథకం చేపట్టిందని ఇప్పటి వరకు ప్రాజెక్టును పూర్తిచేయకపోవటం విచారకరమన్నారు. ప్రభుత్వం సత్వరమే చిన ్నకాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాదయాత్రలో భాగంగా కన్నెపల్లి గ్రామంలో 50మంది యువకులు బిజెపి పార్టీలో చేరారు. ఈ పాదయాత్రలో బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి, యాత్ర ప్రముఖ్ పాపయ్య, ప్రబరి అనిల్‌రెడ్డి, పోతరవేన క్రాంతికుమార్, చిలువేరి సతీష్, సిరిపురం శ్రీమన్నారాయణ, మల్క మోహన్‌రావు, బొమ్మన భాస్కర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేసిన రాష్ట్ర బడ్జెట్

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం బడ్జెట్ 2,90,396 కోట్లలో కేవలం 19,093 కోట్లు (6.57శాతం) మాత్రమే విద్యా రంగాన్ని పరిమితం చేయడం విద్యా రంగం పట్ల ప్రభుత్వ వైఖరి అర్ధమవుతుందని అన్నారు. ఉన్న విద్యకు 3001 కోట్లు కేటాయించారని, మొత్తం బడ్జెట్‌లో 10శాతం నిధులు కూడా విద్యా రంగానికి కేటాయించకపోవం సరికాదని అన్నారు. దీన్ని బట్టి చూస్తే విద్యా రంగం పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి ఏరకంగా ఉందో అర్ధమవుతుందని అన్నారు. గత సంవత్సరం కేటాయింపుల కంటే ఈ బడ్జెట్‌లో 0.31శాతం నిధులు ఎక్కువ అనిపించినా మొత్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు, విశ్వ విద్యాలయాల అభివృద్ధి, గురుకులాల అభివృద్ధి, మన ఊరు మన బడి లాంటి ముఖ్య పథకాల అమలుకు ఈ నిధులు ఏ మాత్రం సరిపోవని, ప్రభుత్వం కేటాయించిన అరకొర నిధులతో విద్యా రంగం మరింత బలహీన పడుతుందని, ప్రభుత్వం విద్యా రంగానికి కేటాయించిన బడ్జెట్‌పైన పునర్ సమీక్షించాలని డిమాండ్ చేశారు.



## వార్త రీజినల్ మేనేజర్ జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త:** వార్త తెలుగు జాతీయ దినపత్రిక రీజినల్ మేనేజర్ వెంకటరత్నం జన్మదిన వేడుకలు జగిత్యాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గల షెడ్యూల్డ్ కులాల బాలికల ఆనంద నిలయంలో 80 మంది విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఆనంద నిలయం వార్డెన్ షబానా, జగిత్యాల బ్యూరో ఇంచార్జీ ఎల్లాల రాజేంధర్‌రెడ్డి, టౌన్ రిపోర్టర్ కొరేపు రాజ కుమార్, అర్బన్ రిపోర్టర్ భారత్ ఫోట్రో గ్రాఫర్ అనిల్ పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువతకు ఉపయోగపడే పోటీ పరీక్షల మెటీరియల్‌ను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచాం

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిరుదో ్యగ యువతకు ఉపయోగపడే పోటీ పరీక్షల మెటిరియల్‌ను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో జిల్లాలోని గ్రంథాలయాల నిర్వహణకు సంబంధించిన బడ్జెట్ తీర్మాణం ఆమోదానికి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ వార్షిక బడ్జెట్ గ్రంథాలయ అభివృద్ధి, నూతన గ్రంథాలయాలకు ప్రభుత్వ భూమి కేటాయింపు, గ్రంథాలయాలకు నిధులు, మున్సిపల్ సెస్, డిజిటల్ లైబ్రరీస్ గూరించి చర్చించడం జరిగిందని, జిల్లా కేంద్ర గ్రంథాలయంతోపాటు కమాన్‌పూర్, జూలపల్లి, కాల్వ శ్రీరాంపూర్, ఓదెల గ్రంథాలయాల నూతన భవనాల కోసం ప్రభుత్వం స్థలం మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్‌కు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, డైరెక్టర్లు అందరి తరుపున రఘువీర్‌సింగ్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని, పాఠకులకు, అభ్యర్థులకు అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచి మెరుగైన సేవలు అందించడానికి తాము ఎప్పుడూ ముందు వరుసలో ఉంటామని తఅన్నారు. సమావేశంలో డైరెక్టర్లు ఇజ్జగిరి రాజు, గుడిసె గట్టయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ పెద్దపల్లి కార్యదర్శి సరిత, విద్యాధికారి సుదర్శన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి వేనుగోపాల్, వయోజన విద్య అధికారి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ మొహమ్మద్ గఫర్, గ్రంథాలయ సంస్థ సిబ్బంది యూనుష్ ఖాద్రీ, సిహెచ్.స్వరూప తదితరులున్నారు.

## సింగరేణిలో వెంటనే గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి

**- ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో టిబిజికెఎస్ గుర్తింపు కాలపరిమితి ముగిసినందున వెంటనే గుర్తింపు రద్దు చేయాలని, వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, అప్పటి వరకు అన్ని కార్మిక సంఘాలకు 1998లో మాదిరిగా కార్మికుల సమస్యలపై సంప్రదింపులు జరిపేందుకు అవకాశం కల్పించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లో సింగరేణి భవన్‌తోపాటు డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ కార్యాలయం ముందు ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబిజికెఎస్ గుర్తింపు రద్దు చేసి, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, లేకపోతే ఎఐటియుసి ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె చేస్తామని హెచ్చరించారు. నాయకులు వివిఎస్.బోస్, మిర్యాల రంగయ్య, డి.శేషయ్య, ఎల్.ప్రకాష్, కె.రాజ్‌కుమార్, వైవి.రావు, జాబిసైదా, ఆరెపల్లి పోశం, వంగ వెంకట్, కె.సారయ్య, కందుకూరి ర ఆజరత్నం, నాయకులు రంగు శ్రీనివాస్, మాదన మహేష్, మిట్ట శంకర్, బోగ సతీష్ బాబు, పర్లపల్లి రామస్వామి, ఉప్పులేటి తిరుపతి, జి.ప్రభుదాస్, ఎం.సంపత్, నాగేంద్ర కుమార్, బలుసు రవి తదితరులున్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టేందుకే రేవంత్‌రెడ్డి పాదయాత్ర



**చందుర్తి, ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర వైఫల్యాలను ఎండగట్టేందుకే పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాదయాత్ర కార్యక్రమాన్ని చేపడుతున్నాడని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హాత్ సే హాత్ జోడో యాత్రను ఆది శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారతదేశ ప్రజలను ఏకం చేయడం కోసం చేసిన భారత్ జోడో యాత్ర గత నెల 30వ తేదీన ముగింపు సందర్భంగా అదే స్ఫూర్తితో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలతో చేయి చేయి కలిపి హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర ద్వారా ఏకతాటిపైకి తీసుకురావడానికి చేపట్టిన పాదయాత్ర సమ్మక్క సారలమ్మ గద్దెల నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. టిపిసిసి పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో మండల కేంద్రాలలో ప్రారంభించడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ సుమారు 6 నెలల పాటు చేసిన పాదయాత్రలో వారి యొక్క అనుభవాలను దేశ ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి అనేక సమస్యల పైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలపైన రైతులపైన, నిరుద్యోగ యువతపైన సామాన్య ప్రజానీకంపైన, నిరుద్యోగ యువతపైన ఈ ప్రభుత్వాలు చేస్తున్నటువంటి నియంత పాలనను ఎండగడుతూ కరపత్రాల ద్వారా ప్రతి గడప గడపకు వెళ్లి చేయి చేయి కలిపి ప్రభుత్వాల వైఫల్యాలను వివరంగా వారికి అర్థమయ్యేలా చెప్పుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసినటువంటి అభివృద్ధిని గుర్తుచేస్తూ ముందుకు సాగడమే హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు అడ్డగోలుగా పెంచి, జీఎస్టీ పేరిట సామాన్య ప్రజలపై అధికభారం మోపి కూరగాయలు సైతం కొనే పరిస్థితి లేకుండా చేశారన్నారు. రైతులకు కేటాయించాల్సిన బడ్జెట్‌లో గతంలో కంటే కూడా కోతలు విధించడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ మానస పుత్రిక అయిన ఉపాధిహామీ పథకానికి తూట్లు పొడిచి కూలీల వేతనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం అంకెల గారడి చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుకు సాధ్యం కాని హామీలను ఇచ్చి, పేద మధ్యతరగతి ప్రజలను మోసం చేశారని, యువతకు ఉద్యోగాలు ఇవ్వక, డబుల్ బెడ్‌రూం, మూడెకరాల భూమి, ఉచిత విద్య, వైద్యంలాంటి అనేక హామీలు ఏది కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న వైనాన్ని ఎండగడుతూ గడప గడపకు వెళ్లి ప్రజలను ఏకం చేయడం జరుగుతుందన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, సర్పంచ్ నేతికుంట జలపతి, నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం, వేల్పుల దేవస్వామి, బాణాల రవీందర్‌రెడ్డి, బొజ్జ మల్లేశం, ధర్మపురి శ్రీనివాస్, ఇందూరి మధు, భీమరాజు కనకరాజు, సంటి ఏసుదాసు, నాగం శ్రీనివాస్, కాసారపు శ్రీనివాస్‌రెడ్డి, గంట మల్లేశం, దారం చంద్రం, దూది శ్రీనివాస్, సంతపురి బాల్‌రెడ్డి, సంకోజి హరీష్, మ్యాకల పర్శరాం, ఏరెడ్డి సత్యనారాయణరెడ్డి, మల్యాల శేఖర్, హనుమంతరెడ్డి, దెబ్బేటి వెంకన్న, దొంతుల మహేందర్‌రెడ్డి, నేదూరి రవి, దేవారెడ్డి, శ్రీనివాస్, వట్టిమల్ల రవి, కిషన్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ప్రారంభం



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రలో మార్కండేయ దేవాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర విజయవంతం కావాలని మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి పాదయాత్ర పోస్టర్‌ను కరపత్రాలు ఆవిష్కరించి మండల కేంద్రంలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ గడప గడప తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసే విధంగా ప్రజలను చైతన్యవంతం చేస్తూ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలన్నారు. రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రను ప్రజలు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకలు కటకం రాజు, కొత్త రవీందర్‌గౌడ్, నేరల నరసింగం, గుగ్గిళ్ళ శ్రీకాంత్, పరశురాములు, అల్వాల లక్ష్మణ్, గంగాధర మహిపాల్, మునిగల రాజు, చుక్క శేఖర్, భరత్, చోటు, బాలు, ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెస్ చైర్మన్‌ను కలిసిన సెస్ ప్రతినిధి



**తంగళపల్లి, ప్రభాతవార్త :** సెస్ చైర్మన్ చిక్కాల రామారావును తంగళపల్లి మండలంలోని కస్బే కట్కూర్ గ్రామ సెస్ ప్రతినిధి గున్నాల రాములుగౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాములుగౌడ్‌కు సెస్ చైర్మన్ చిక్కాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్‌గౌడ్, సాయిరావు, సాయిగౌడ్, శ్రీనివాస్, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన పులి రాజు అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా నిరుపేద కుటుంబం కావడంతో గ్రామ యువకులు సోమవారం 62 వేల రూపాయల విరాళాలు సేకరించి బాధ్యత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈర్లపల్లి రాజు, వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, ఉపసర ్పంచ్ పడిగెల గౌతమి శ్రీనివాస్, ప్యాక్స్ డైరెక్టర్ శంకర్, వార్డు సభ్యులు ఎన్నం శ్రీధర్, అర్సం సాగర్, పోతరాజు గంగాధర్, నందు, నాయకులు ఈసరి శ్రీనివాస్, కొట్టె లచ్చయ్య, సాన జలంధర్, పొంచెట్టి తిరుపతి, ముడపెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో సంబరాలు




**చందుర్తి, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవికాలం నాలుగు సంవత్సరాలు పూర్తికావడంతో చందుర్తి మండలం రామన్నపేట గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం పాలకవర్గం సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. సర్పంచి దుమ్ము అంజయ్య కేక్ కోశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజయ్య మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి సహకరిస్తూ తోడ్పడుతున్న ఎమ్మెల్యే సభ్యులు రమేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతం భూలక్ష్మి దేవయ్య, పంచాయతీ కార్యదర్శి సందీప్, గ్రామ కోఆప్షన్ సభ్యులు పోతరాజు నాగేశం, వార్డు సభ్యులు తిప్పని అజయ్, చింతం శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్‌రెడ్డి, ముదిగంపల్లి రాములు, తిప్పని దేవేంద్ర, కన్నం ఆదిలక్ష్మి, చెన్నవేని వర్షిణి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కేటిఆర్‌ను కలిసిన సిరిసిల్ల బిఆర్ఎస్ నాయకులు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మంత్రి కేటిఆర్‌ను బడ్జెట్ సమావేశం అనంతరం సిరిసిల్ల జిల్లాకు చెందిన నాయకులు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ నియోజకవర్గంలోని పరిస్థితులను జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. రానున్న రోజుల్లో జిల్లాలో జరగబోయే పలు కార్యక్రమాల్లో పాల్గొనాలని కేటిఆర్‌ను నాయకులు ఆహ్వానించినట్లుగా తెలిసింది. కేటిఆర్‌తో పాటు ఆప్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ఉన్నారు. మంత్రిని కలిసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ముస్తాబాద్ మండల రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు, ముస్తాబాద్ ఎంపీపీ జనగామ శరత్‌రావు, బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ తాజా మాజీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నారు.

## విద్యారంగానికి బడ్జెట్‌లో ప్రాధాన్యత అంతంత మాత్రమే

**చందుర్తి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రవేశపెట్టిన 2,90,396 కోట్ల భారీ బడ్జెట్లో మరొకసారి విద్యారంగానికి నిరుత్సాహపరిచే విధంగా కేవలం 19093 కోట్ల కేటాయింపులు 6.75 శాతంకి మాత్రమే పరిమితి చేయడం విద్యారంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తెలియజేస్తుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి సంపతి రమేష్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖకు 16092 కోట్లు(5.54 శాతం) మరియు ఉన్నత విద్యకు 3001 కోట్లు(1 శాతం) కేటాయింపు చేయడం నిరుత్సాహపరిచిందని, 2023-24 సంవత్సరపు మొత్తం బడ్జెట్ 2,90,396 కోట్లలో కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయించకపోవడం శోచనీయమని, తద్వారా పాఠశాల, ఉన్నత విద్యలో కూడా నామమాత్ర కేటాయింపులేనని అర్థమవుతుందని, మరోవైపు కేంద్ర ప్రభుత్వం సైతం విద్యారంగానికి ఆశించిన స్థాయిలో నిధులు కేటాయింపు చేయడం లేదని, ఈ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపుల వలన విద్యారంగంలోని మౌళిక వసతులు కల్పన కష్టతరంగా మారి నాణ్యమైన విద్య అందదు. అదేవిధంగా ఉన్నత విద్యలో పరిశోధన, అభివృద్ధి జరగదని, నేటి ఆధునిక అవసరాల అనుగుణంగా విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లి, విద్యార్థుల్ని సమర్థ మానవ వనరులుగా మార్చడానికి బడ్జెట్ కేటాయింపులు అధికంగా ఉండాలని ఆయన అన్నారు.

## పల్లెల అభివృద్ధికి ప్రత్యేక కృషి

**చందుర్తి, ప్రభాతవార్త :** పల్లెల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అన్నారు. చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో మున్నూరుకాపు సంఘం వద్ద మండల పరిషత్ నిధుల ద్వారా బోరుబావి మోటార్‌కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేములవాడ శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో మండలంలో మౌళిక వసతుల, కుల సంఘాలకు, మహిళా సంఘ భవనాలకు, పేదలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్‌రూం, శుద్ధ నీటి జల కేంద్రాలను అన్ని గ్రామాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు ఎడ్ల మహేష్, నాయకులు బైరగోని రమేష్, దేవస్వామి, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శంకర్ కుషాల్, శ్రీనివాస్‌చారి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెస్ గ్రామ ప్రతినిధుల ఎన్నిక

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో సెస్ గ్రామ ప్రతినిధుల ఎన్నికలు సోమవారం జరిగాయి. గ్రామంలో సెస్ ఒకటవ ప్రతినిధిగా కేశవేణి రాజు, రెండవ ప్రతినిధిగా ఊగిలె శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సెస్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబిరు నరేష్, కొమ్ము రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లాంఛనంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టం కార్యాలయం ప్రారంభం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టం కార్యాలయం ప్రారంభోత్సవం సోమవారం లాంఛనంగా జరిగింది. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 16 జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో ఈ సిస్టంను తెలంగాణ రాష్ట్ర చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ వర్చువల్ విధానంలో సోమవారం ప్రారంభించారు. ఈ వర్చువల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ పి.నవీన్ రావు, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.నాగరాజు



జిల్లాలో ఈ సిస్టం కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.అర్జున్, కె.రాణి, జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.సురేష్‌బాబు, న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్‌గా, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సెల్‌గా, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్‌గా నియమితులైన న్యాయవాదులను అభినందించారు. పేదవారికి, మహిళలకు, వృద్ధులకు అన్యాయం జరుగకుండా చట్టం దృష్టిలో అందరూ సమానులే అనే ఉద్దేశ్యంతో పని చేయాలని సూచించారు. సహాయం కోసం ప్రతివాదుల వాధనలను అర్థం చేసుకొని న్యాయం జరిగేలా సహకరించాలని కోరారు.




## బిఆర్ఎస్ రామగుండం కార్పొరేషన్ యూత్ కో ఆర్డినేటర్‌గా పల్లె హరీష్ రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ రామగుండం కార్పొరేషన్ యూత్ కో ఆర్డినేటర్‌గా పల్లె హరీస్ రెడ్డి నియమితులయ్యారు. సోమవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆయనకు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. పార్టీ కార్యక్రమాలను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పాటు పడాలని, రామగుండం కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో పదవీ అప్పగించినందుకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు, నియామకానికి సహకరించిన బిఆర్ఎస్ నేతలు బెంద్రం రాజిరెడ్డికి, దొమ్మేటి వాసుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



టిపిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్ర ప్రారంభ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. యాత్రలో భాగంగా సోమవారం టిపిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి ములుగు గట్టమ్మ దేవాలయం, మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆయన వెంట ఎమ్మెల్యే సీతక్క, మహబూబాబాద్ ఇన్‌ఛార్జి, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు పాల్గొన్నారు.

## విద్యా రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

### - పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్

ముత్తారం, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన 2,90,396 కోట్ల బడ్జెట్‌లో విద్యా రంగాన్ని విస్మరించిందని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం బడ్జెట్‌లో కేవలం 6.57శాతం 19,093 కోట్లు మాత్రమే విద్యా రంగానికి కేటాయించడం అన్యాయమని అన్నారు. గత సంవత్సరం 7.30శాతం నిధులు కేటాయించి, ఈ సంవత్సరం మళ్లీ తగ్గించడం సరికాదని అన్నారు. మొత్తం 30శాతం నిధులు ప్రభుత్వ రంగానికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## సిమ్ టార్స్‌లో శిక్షణా తరగతులు ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి స్థాయిలో ఎంపిక చేసిన 24 మంది సర్వే యర్లకు ఆర్జీ 2 ఏరియాలోని సిమ్ టార్‌సలో ఆటోక్యాడ్ సివిల్ 3డి సాఫ్ట్‌వేర్ టెక్నాజీలపైన శిక్షణా తర గతులను నిర్వహిస్తున్నారు. సోమవారం ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథులుగా ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్, కార్పొరేట్ జిఎం సర్వే గోవర్ధన్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం ఎ.మనో హర్ మాట్లాడుతూ ఈ నెల 20 వరకు రెండు వారాల పాటు సర్వేయర్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. సింగరేణిలో వంద మిలియన్ టన్నుల లక్ష్యం వైపు దూసుకుపోతున్న క్రమంలో భారీ ఉత్పత్తిని సాధించేందుకు ఓపెన్‌కాస్ట్‌లపైన ఆధారపడి పని చేస్తున్నామని, ఓసిపి గనుల లక్ష్యాలలో ఆటో కాడ్ సివిల్ 3 డి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ ఆఫ్ లోడింగ్ వర్క్‌లో లోపాలను తగ్గించడానికి, ఖచ్చితమైన సర్వే, లెక్కలు, అవసరం అయిన డ్రాయింగ్‌లు, డిజైన్‌ల కోసం ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే కార్పొరేట్ డిజిఎంలు రాజేశ్వర్, దయాకర్, డిజిఎం సిమ్‌టార్స్ ఎకెకె శర్మ, చైతన్య టెక్నాలజీస్ ఫ్యాకల్టీ చైతన్య, అన్ని ఏరియాల సర్వేయర్లు ఉన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించిన కాంగ్రెస్ శ్రేణులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లోని విద్యుత్ సబ్ స్టేషన్‌ను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ముట్టడించారు. త్రీ ఫేజ్ కరెంట్, ఎసిడి ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరసన కారులను పెద్దపల్లి ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ త్రీ ఫేజ్ కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియక అన్నదాతలు వ్యవసాయ బావుల వద్ద పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ఎసిడి ఛార్జీలతో పేద ప్రజల నడ్డివిరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఎసిడి ఛార్జీలు తొలగించాలని, రైతులకు 24గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఇ దాసరి తిరుపతి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆరె సంతోష్, సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, కౌన్సెలర్ నెత్తెట్ల స్వరూప కుమార్, మాజీ ఎంపిటిసి కట్కూరి సుధాకర్ రెడ్డి, గన్నమనేని తిరుపతి రావు, మాజీ సర్పంచ్ కుమారస్వామి, మధు, సదయ్య, మిట్టపల్లి శ్రీకాంత్, నాంసాని శ్రీనివాస్, మిడిదొడ్డి వెంకటేష్ తదితరులున్నారు.

## హాత్ హాత్ జోడా యాత్ర విజయవంతం కావాలని పూజలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



టిపిసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రారంభించిన హాత్ హాత్ జోడా యాత్ర విజయవంతం కావాలని పెగడపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జెల స్వామి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధ్ర వెంకట్ రావు, నరేష్ కుమార్, అయితరవేని కొమురయ్య, నంది రెడ్డి, నర్సయ్య, సింగాసాని స్వామి తదితరులు ఉన్నారు.

## ఫిబ్రవరి 20లోపు అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవార్డులకు దరఖాస్తులు సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న నిర్వహించనున్న సందర్భంగా వివిధ రంగాల్లో విశేష కృషి, ప్రతిభ కనబరిచిన మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులను అందిస్తుందని, అర్హులైన వారు అవార్డుల కోసం ఫిబ్రవరి 20లోపు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ద రఖాస్తులను టిజిఎస్ఆర్‌సిడబ్ల్యూఎట్‌దిరేట్‌జిమెయిల్‌కు గానీ, హార్డ్ కాపీని హైదరాబాద్‌లోని కమీషనరేట్ కార్యాలయంలో ఫిబ్రవరి 20లోగా సమర్పించాలని, ఇతర వివరాలకు 9440852495కు సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా ఎబివిపి జిల్లా విద్యార్థి సమ్మేళనం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) జిల్లా శాఖ ఆధ్వర్యంలో 1200 మంది విద్యార్థులతో ఎబివిపి జిల్లా విద్యార్థి సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచకొండ గిరి బాబు పాల్గొన్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్య, వైద్య ఆర్థిక అంశాలపై ముందుగా తీర్మాణాలు చేశారు. అనంతరం వైశ్య భవన్ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు భారీ శోభ యాత్ర నిర్వహించి బహిరంగ సభ చేపట్టారు. జిల్లా వ్యాప్తగా ఉన్న విద్యా రంగ సమస్యలు, పెండింగ్‌లో ఉన్నటువంటి రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ లు విడుదల చేయాలని, అలాగే విద్యార్థి వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వ పోకడలను వ్యతిరేకిస్తూ బహిరంగ సభలో తీర్మాణాలు చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఉద్యమానికి శ్రీకారం చుడదామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మరవేని రంజిత్ , మెంబెర అజయ్, సాయి, శ్రీధర్, కీసరి మనీషా, మారం సందీప్, వేల్పుల నాగ చంద్ర, పూసాల విష్ణు , బండి రాజశేఖర్, వేల్పుల నితిన్, పిడుగు సిద్ధార్థ తదితరులున్నారు.

# బలరాం జన్మదినం అభిమానుల సంగ్రామం

### - జన సంద్రమైన ఇచ్చోడ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




నభూతో.. నభవిష్యత్ అన్న చందంగా విఠల్‌రెడ్డి గార్డెన్‌లో సోమవారం బలరాం అభిమానులతో కిటకిటలాడింది. ఒక సాధారణ వ్యక్తి ఆసాధారణ రీతిలో అభిమానులను సంపాదించుకోవడం హర్షించదగ్గ విషయం. సేవ చేస్తే ఇంతగా అభిమానిస్తారనడానికి బలరామే నిదర్శనం. అతని జన్మదినం సందర్భంగా దాదాపు 118 మంది రక్తదానం చేశారంటే అతను చేసిన సేవ ఏదో ఒక రూపంలో బోథ్ నియోజక వర్గంలోని ప్రతి గుండెను తాకిందని అర్థమవు తుంది. జనాలను మభ్యపెట్టే నాయకులను చూసామే గాని జనంలోంచి వచ్చిన సేవకుడైన నాయకున్ని చూస్తున్నామని ప్రజలు గర్వపడడం బోథ్ చరిత్రలో ఇదే మొదటిసారి కాబోలు. ప్రజలు ప్రేమిస్తే నాయకుడు ఇలా ఉంటాడని బలరాంను చూస్తే తెలుస్తుంది. తన పుట్టిన రోజు సందర్భంగా వచ్చిన అభిమానులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చిట్యాల సుహాసినిరెడ్డి, ఇచ్చోడ ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణను గిరి యువత సద్వినియోగం చేసుకోవాలి

### - ఐటీడీఏ ఇన్‌చార్జి ప్రాజెక్టు అధికారి కె.వరుణ్‌రెడ్డి

ఉట్నూర్, ప్రభాతవార్త:



గిరిజన సాంప్రదాయ, ఆదివాసీ కళా -చిత్రకళలు, గోండి పెయింటింగ్స్‌లో గిరి యువతకు 2 నెలలు ఉచిత భోజనం, వసతితో కూడిన శిక్షణ అందించడం జరుగుతుందని ఐటీడీఏ ఇన్‌చార్జి పీఓ కె.వరుణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు ఎస్ఎస్‌సీ, పాస్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలతో ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఈనెల 10లో హాజరు కావాలని కోరారు. శిక్షణ అనంతరం వివిధ ప్రయివేట్ సంస్థలలో ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాకలు ఐటీడీఏ జాబ్ డిస్ట్రిక్స్ మేనేజర్ 9032383999ను సంప్రదించాలని తెలిపారు.

## పత్తి పంటకు మద్దతు ధర ప్రకటించే వరకు పోరాటం

### -ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్‌నాయక్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



పత్తి పంటకు మద్దతు ధర రూ.10వేల వరకు పెంచేంత వరకు రైతుల పక్షాన నిలబడి కాంగ్రెస్ పోరాటం చేస్తుందని ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్‌నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పాలిట శాపంగా మారాయని పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పండించిన పత్తి పంటకు ధర పెంచకపోవడం దారుణమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరావ్, ఉత్తం ముఖాడే, బావురాజ్, భగవాన్, నాగోరావ్ పాల్గొన్నారు.

## 12న సేవాలాల్ జయంతి ఆహ్వాన పత్రిక అందజేత

నేరడిగొండ, ప్రభాతవార్త:

హైదరాబాద్‌లోని 12వ తేదీన జరగనున్న బంజార భవనంలోని సేవాలాల్ జయంతి వేడుకలకు హాజరు కావాలని గిరిజన లంబాడ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ కోరారు. నేరడిగొండ మండల జడ్పీటీసీ అనిల్‌జాదవ్‌కు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మండల ఐక్యవేదిక కోశాధికారి వినీష్ రాథోడ్, మండల నాయకులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

### - సర్పంచ్ రాథోడ్ రాంచందర్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రాథోడ్ రాంచందర్ అన్నారు. సోమవారం మండలంలోని డొంగర్ గావ్ గ్రామంలో కంటి వెలుగు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అందత్వా నిర్మూలన లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగును పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఈ శిబిరం నాలుగు రోజుల పాటు ఉంటుందని పేర్కొన్నారు.ఉచిత కంటి పరీక్షలతో పాటు కళ్ల అద్దాలను, మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మడావి శేశ నారాయణ, పంచాయతీ కార్యదర్శి జాదవ్ రితేష్, డాక్టర్ సంతోష్, మెడికల్ ఆఫీసర్ అశోక్, ఆనంద్, ఏఎన్ఎం, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎం.అశోక్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



సోమ వారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్‌రెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి బాధ్యతలు స్వీకరించిన ట్రాఫిక్ సీఐ ఎం. అశోక్ 2009 సంవత్సరంలో పోలీసు డిపార్ట్‌మెంట్‌లోకి అడుగు పెట్టి 2020 సంవత్సరంలో సీఐగా పదోన్నతి పొంది స్టేట్ ఇంటెలిజెన్స్ బ్యూరోలో విధులు నిర్వహించారు. సోమవారం ట్రాఫిక్ సీఐగా ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేయడం జరిగింది. సోమవారం మల్టీ జోన్ వన్ ఐ జీ ఎస్. చంద్రశేఖర్ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీకి రిపోర్టు చేయడం జరిగిందని తెలిపారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్దిదారులను గుర్తించాలి

### -ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి మున్సిపాలిటి పాలకవర్గం అధికారులతో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు.

# ఆదిలాబాద్ వార్త

## ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు ఆహ్వానం అందజేత

నేరడిగొండ, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని ఈనెల12న జరగనున్న బంజార భవనంలోని సేవాలాల్ జయంతి వేడుకలకు హాజరు కావాలని గిరిజన లంబాడ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు జాదవ్ మహేందర్ హాజరు కాగలరని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మండల ఎంపీపీ రాథోడ్ సజన్, నేరడిగొండ ఐక్యవేదిక కోశాధికారి వినీష్ రాథోడ్, మండల నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించండి

### -ఐటీడీఏ ఏపీఓ కనక భీంరావు

ఉట్నూర్, ప్రభాతవార్త:



ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ఏపీఓ కనక భీంరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ దరఖాస్తులను సమర్పించారు. గుడిహత్నూర్ మండలంలోని ధరమడుగు గ్రామానికి చెందిన సిడాం జమునబాయి తనకు వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని, జన్నారం మండలం కొత్తపేట గ్రామానికి చెందిన పవార్ దినేష్ రైతుబందు ఇప్పించాలని, అదే గ్రామానికి చెందిన కొడప అయ్యుబాయి, ఆర్ఓఎఫ్ఆర్ వ్యవసాయ భూమికి విరాస పట్టా మంజూరు చేయాలని కోరారు.ఈ ప్రజావాణిలో ఏపీఓ (పీవీటీజీ) ఆత్రం భాస్కర్, ఓఎస్‌డి కృష్ణయ్య, ఏఓ రాంబాయి, జెడీఎయ్ నాభూషణ్ పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఆడే గజేందర్

నేరడిగొండ, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ రాజ్ సోమ వారం మర్యాద పూర్వకంగా డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, బోథ్ నియోజక వర్గ నాయకులు ఆడే గజేందర్‌లు కలిశారు. అనంతరం కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట వివిధ మండల నాయకులు ఉన్నారు.

# మాస్టర్‌ప్లాన్ రద్దు చేయాలని కలెక్టరేట్ ముందు బీజేపీ మహాధర్నా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నియంత పాలన కొనసాగిస్తున్నారని, మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమంను ఇటీవల చేపట్టగా పోలీసులతో అక్రమంగా అరెస్టులు చేయించి ధర్నాకు అనుమతులు లేవని తెలుపడంతో బీజేపీ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ ధర్నాకు షరతులతో కూడిన అనుమతులను తీసుకురావడం జరిగిందన్నారు. మాస్టర్ ప్లాన్ పట్టణంలోని మంజులాపూర్ రైతులను, పట్టణ ప్రజలను నట్టేట ముంచేవిధంగా ఉందని, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆస్థులను విలువలను పెంచుకోవడానికి ఈ మాస్టర్‌ప్లాన్ తయారుచేసి పేద రైతులకు ఇబ్బందులకు గురిచేస్తు న్నాడన్నారు. అలాగే పట్టణంలోని సోఫీనగర్ ప్రాంతంలో ఉన్న ఇండస్ట్రియల్ జోన్‌ను వారి అనుచరులకు కేటాయించి దాన్ని కమర్షియల్ జోన్‌గా మార్చడం రైతులకు శోకంగా మిగిలిందన్నారు. కలెక్టర్ సమీకృత కార్యాలయం ప్రాంతంలో గ్రీన్‌జోన్ ప్రాంతాన్ని తరలించి కమర్షియల్ రెసిడెన్సి జోన్‌గా మార్చడం పట్ల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిలో ఉన్నారన్నారు. కేవలం కమీషన్ల కోసమే ఈ మాస్టర్‌ప్లాన్ రూపొందించారన్నారు. మున్సిపల్ ఉద్యోగులను అక్రమ మార్గంలో నియమించుటకు మంత్రిగారి అక్రమార్చనకు నిదర్శనమన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఇంచార్జి రావుల రాంనాథ్, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ అప్పాల గణేష్, బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నాయుడు మురళీధర్, న్యాయవాది అంజికుమార్‌రెడ్డి, కమలన్‌నయన్, గాదెవిలాస్, శ్రావణ్‌రెడ్డి, రాచకొండ సాగర్, ఒడిసెల అర్జున్, కత్తినరేంధర్, శ్రీధర్, అమరవేణి నర్సాగౌడ్, భూపతిరెడ్డి, అల్లం భాస్కర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.





## బీజేపీపై యుద్ధానికి సిద్ధంకండి

**- ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు**

పెంబి, ప్రభాతవార్త :



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాదిగలకు హామీనిచ్చి 9 సంవత్సరాలు మాదిగలను మోసం చేస్తూ వస్తుందని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్‌లో అమిత్‌షా, హైదరాబాద్‌లో నరేంద్రమోడీ పర్యటనలో బలంగా నిరసనలు తెలపడానికి అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోతే రాజకీయపరంగా కూడా బీజేపీకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా కన్వీనర్ శనిగారపు కమలాకర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి మునుగురి ప్రణీత్ మాదిగ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల నుంచి వచ్చిన ఎంఆర్‌పిఎస్, ఎంఎస్పీ నాయకులు , కన్వీనర్లు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

నిర్మల్, ప్రభాతవార్త :



ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రజాఫిర్యాదుల విభాగంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 15 దరఖాస్తులు వచ్చాయని, వీటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రతీసోమవారం నిర్వహించే ప్రజావాణి జిల్లాతోపాటు మండలాల్లో కూడా నిర్వహించడం జరుగుతుందని, తహసిల్దార్‌లు అందుబాటులో ఉండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆర్జీదారుని సమస్యలను పరిష్కరించాలన్నారు. మండలాల్లో పరిష్కారం కాలేని సమస్యలను జిల్లాలో పరిష్కారం కొరకు ప్రజావాణిలో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, రాంబాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని టిటియు జేపసి ఆధ్వర్యంలో మంత్రికి వినతి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం టీటియూ ఏజేసి ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటిశాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తీరక రామారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సమస్యలపై, జీవోనెం. 3పై సుప్రిం కోర్టులో రివ్యూ పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున ఏజెన్సీ, మైదాన ప్రాంతాలకు వేరు వేరుగా పదోన్నతులు చేపట్టాలని కోరగా సానుకూలంగా స్పందించిన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తెలిసినట్లు వారు తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ విప్ రేగ కాంత రావు, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో పాటు ఏటీపే తరపున మంత్రికి తమ సమస్యలు వివరించేందుకు కృషిచేసిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కల్లూరి జయబాబు, మెస్రం గంగారాంలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోర్శ వెంకటేశ్వర్వులు, డీడీ ఏఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు పూనెం శ్రీనివాస్, ఏటిపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్, కె.నాగయ్య, సారయ్య, ఆసిఫాబాద్ జిల్లా అద్యక్షులు తలండి లక్ష్మణ్, కోట్నాక భీమ్‌రావు, మడావి శ్రీనివాస్, మెస్రం జగన్, మడావి మనోహర్, కుమ్రం శ్రీనివాస్, ఆడ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తల్లి కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ టిడి జనార్ధన్ రావు కాసాని జ్ఞానేశ్వర్‌రావును పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్సీ జనార్ధన్‌రావు వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ రాజ్‌ను తలమడుగు మండల ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.



ఈసందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, బజార్‌హత్నూర్ జడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్, వైస్ ఎంపీపీ దివ్య మాధవ్, రుయ్యాడి ఎంపీటీసీ రమేశ్‌రెడ్డి, సుంకిడి ఎంపీటీసీ వెంకన్న, మాజీ జడ్పీటీసీ బాబాన్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ ప్రకాష్‌రావు, పోతయ్య, వినోద్ పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

నేరడిగొండ, ప్రభాతవార్త:



రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ జాన సమితి నాయకుడు కంతి మోహన్‌రెడ్డి అన్నారు.మండలంలోని సూర్య గార్డెన్‌లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన గిట్టుబాటు ధర లేక పత్తి పంటలను ఇండ్లలోని నిల్వ ఉంచుకుంటున్నారన్నారు. రైతుకు గిట్టుబాటు ధర లేకపోవడంతో తెచ్చిన అప్పులు తీర్చలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు 24గంటల త్రీఫేజ్ విద్యుత్ అందిస్తామని చెప్పి కనీసం ఒక గంట కూడా ఉంచడం లేదన్నారు. ఈసమావేశంలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్ ఆడే, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వినయ్‌కుమార్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు తిలక్‌రావు, జగిత్యాల జిల్లా చింతకుంట శంకర్, తరుణ్ పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణను గిరి యువత సద్వినియోగం చేసుకోవాలి

**- ఐటిడిఎ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి వరుణ్‌రెడ్డి**

నిర్మల్, ప్రభాతవార్త :



గిరిజన సాంప్రదాయ, ఆదివాసి కళా, చిత్రకళలు, గోండి పేయింటింగ్స్ నందు గిరి యువతకు 2 నెలల ఉచిత భోజనం, వసతితో కూడిన శిక్షణ అందించడం జరుగుతుందని ఐటిడిఎ ఇంచార్జి పివో కె.వరుణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగ యువతి, యువకులు ఎస్ఎస్‌సి పాస్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, కుల ధృవీకరణపత్రాలతో ఉట్నూరు కేబి కాంప్లెక్స్ యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఈనెల 10వ తేదిన హాజరు కావాలని కోరారు. ఈ ఉచిత శిక్షణను ఉమ్మడి ఆదిలాబాద్‌ఖ జిల్లాలోని గిరిజన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని పివో కోరారు. మరిన్ని వివరాలకు ఐటిడిఎ జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (9032383999) కు సంప్రదించాలని తెలిపారు.

# ఘనంగా జడ్పీచైర్‌పర్సన్ కోవలక్ష్మి జన్మదిన వేడుకలు

**జైనూర్ మార్కెట్ యార్డులో మెగా వైద్య శిబిరం**
**... పాల్గొన్న కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పి సురేష్‌కుమార్, ప్రముఖులు**

జైనూర్,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకలకు ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ అయిన కలెక్టర్ రాహుల్‌రాజ్, జిల్లా పోలీసు శాఖ ఎస్పి సురేష్‌కుమార్‌తో పాటు ప్రముఖులు హాజరయ్యారు. జన్మదినం సందర్భంగా కోవలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. పెద్దఎత్తున ప్రజలు హాజరయ్యారు. జన్మదినం సందర్భంగా కోవలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి అపూర్వ



స్పందన లభించింది. పెద్దఎత్తున ప్రజలు హాజరై వైద్య చికిత్సలు చేయించుకున్నారు. 12 మంది ప్రత్యేక వైద్య నిపుణులు వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించారు. జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మి జన్మదినం సందర్భంగా స్థానిక మహిళలు జడ్పీచైర్‌పర్సన్‌పై పూలవర్షం కురిపించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పి సురేష్‌కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు, రాష్ట్ర హజ్‌కమిటి సభ్యులు ఇంతి యాజ్‌లాల, జిల్లా అదనపు జిల్లా అధికారి సుధాకర్ నాయకులు, ఎంపిపి కుమ్ర తిరుమల, జడ్పి కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలిబ్, కోవలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్, సిర్పూర్ యు జడ్పిటిసి కోవ అరుణ, ఫౌండేషన్ కార్యదర్శి కోవ సాయి, వైస్ ఎంపిపిలు చిర్లె లక్ష్మణ్, అబ్దుల్‌కలాం, సహకార సంఘం చైర్మన్‌లు కొడప హన్నుపటేల్, శివాజి, ఎంపిడివోలు ప్రభుదయ, మధుసుదన్, శశికళకాకూర్, మండల కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్‌ఖాన్, సర్పంచ్‌లు పార్వతి లక్ష్మణ్, మడావి భీంరావు, రాహుల్, శ్యామ్‌రావు, సన్‌రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, హెచ్‌ఆర్‌న్యూస్ చైర్మన్ షేక్ జమీల్, ఎండి జిల్లాపల్లి శంకర్, నాయకులు అంబాజిరావు, అహ్మద్‌ఖాన్, జాడి రవీందర్, కాసీం, ముజాహిద్, నదీం, కనక గంగారాం, హైదర్, మజర్, జిల్లాలోని ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎంపిడివోలు, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## రైతు హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో

వాంకిడి,ప్రభాతవార్త :



వాంకిడి మండల కేంద్రంలో సోమవారం రైతు హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా బంద్ విజయవంతమైంది. పత్తి పంటకు క్వింటాల్ రూ.15 వేల రూపాయలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ క్వింటాల్ పత్తికి రూ. 15 వేల రూపాయలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తలవంచైనా క్వింటాల్ పత్తికి రూ. 15 వేల రూపాయలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. రాస్తారోకోతో దాదాపు రెండు గంటల వరకు జాతీయ రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో రైతు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బొట్టుపల్లి జయరాం, ఉపాధ్యాక్షులు మెంగాజి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎలకతి సుచిత్, వాంకిడి బీఆర్ఎస్ నాయకులు దీపక్ ముండే, వాసు, కొబ్రగడె విలాస్, మండల కేంద్రంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## పత్తికి మద్దతు ధర కల్పించాలని పత్తి రైతుల ధర్నా

సిర్పూర్(టి),ప్రభాతవార్త :



పత్తి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ సిర్పూర్ (టి)లో సోమవారం రైతులు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జమీర్ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చౌదరి నానాజి, ఎంపిటిసి సోహెల్ అహ్మద్, రైతు సంఘం నాయకులు బాలాజీ, దేబోత్ మేస్త్రీ, కె.శ్యామ్‌రావు, బోర్కుట్ బాలాజీ, మోహన్, శంకర్, కిర్మారే తరుణ్, సాత్గారే శ్రీకాంత్, సతీష్, చౌదరి సంతోష్, రైతులు, పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను పరిశీలించిన అధికారులు

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలోని బీసి హాస్టల్‌కు సంబంధించిన ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టడంతో ఎంపీడీఓ మాధవి, ఎంపిఓ రమేష్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి తుకారం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అచ్యుత్‌రావు, సోమవారం నిర్మాణ స్థలాన్ని పరిశీలించి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లయితే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ నిర్మాణాన్ని కొనసాగించి నట్లుయిత మిగిలి ఉన్న ఉన్న ప్రభుత్వ భూమిని మరి కొంత మంది అక్రమ నిర్మాణాలు చేసే అవకాశం ఉంటుందని, అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకొని, ప్రభుత్వ భూములను కాపాడాలని మండల వాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీ బస్సు బోల్తా

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

ఆసిఫాబాద్ డిపోకు చెందిన లగ్జరీ బస్సు బోల్తా కొట్టింది. సోమవారం ఉదయం 6 గంటలకు ఆసిఫాబాద్ నుండి హైదరాబాద్‌కు వెళ్లే లగ్జరీ బస్సు పెద్దవాగు సమీపంలో ప్రమాదానికి గురైంది. ఆ బస్సులో ఏడుగురు ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని తెలిసింది.స్వల్ప గాయాలు తప్ప ఏమి కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కండక్టర్, డ్రైవర్‌లను మెరుగైన వైద్య చికిత్స కోసం మంచిర్యాలకు తరలించారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారం దిశగా చర్యలు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారం దిశగా కృషిచేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని బెజ్జూర్ మండలం జైహింద్‌పూర్ గ్రామస్తులు కొత్త చెరువు ముంపుకు గురైన భూమి నష్టపరిహారం నిధులు అందించాలని, పెంచికల్‌పేట్ మండల దర్గాపల్లి గ్రామానికి చెందిన సాద్కరి లస్మయ్య తాను జనకాపూర్ గ్రామ శివారులో పుణ్యభూమిని సాగుచేస్తూ జీవిస్తున్నామని, భూమిపై తనకు నూతన పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేసి రైతుబంధు వర్తింపచేయాలని, కెరమెరి మండలం నాగల్ గొంది గ్రామానికి చెందిన మారుబాయి, సిడాం రాజు, ఆత్రం పగ్గుబాయి తమకు గల పట్టా భూమికి రైతుబంధు డబ్బులు ఇప్పించాలని, సిర్పూర్ (టి) మండల కేద్రానికి చెందిన సాలిన పర్వీన్ నిరుపేదరాలిని అయిన తనకు ప్రభుత్వం అందిస్తున్న రెండు పడకల ఇండ్ల పథకంలో అవకాశం కల్పించి ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఇలా పలువురు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతీ దరఖాస్తులు పరిశీలించి సంబంధిత శాఖ అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తికి మద్దతు ధర కల్పించాలని ఆర్డీవోకు వినతి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



పత్తికి క్వింటాల్‌కు రూ. 15వేల మద్దతు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసి,ఎస్సి,ఎస్టీ వర్గాల ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతులు, సన్నకారు రైతులు పత్తికి గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు ఇంట్లోనే పత్తిని నిల్వ చేసుకుంటున్నారని అందువల్ల అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని రైతులకు న్యాయం జరగాలని వారు డిమాండ్ చేశారు. అంతకు ముందు స్థానిక రాజీవ్‌గాంధీ చౌరస్తాలో పత్తికి మద్దతు ధర కల్పించాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసి సంఘం నాయకుడు గజ్జల లక్ష్మణ్, అందవెల్లి సర్పంచ్ మెకార్తి గంగన్న, ఒడ్నాల సురేష్, ఎమ్మాజి మహేష్, పుల్ల శ్రీకాంత్, మదాసు కిరణ్, పుల్ల శంకర్, మాలీ సంఘం నాయకులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు, రైతు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బంద్ సంపూర్ణం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలనే డిమాండ్‌తో తలపెట్టిన జిల్లా బంద్ ప్రశాంత వాతావరణంలో సంపూర్ణంగా ముగిసింది. సోమవారం జిల్లా కేంద్రంలో రైతులు తలపెట్టిన జిల్లా బంద్‌కు స్థానిక వ్యాపారులు విద్యా సంస్థలు మద్దతు తెలపడంతో బంద్ విజయవంతమైంది. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు రైతు హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్దవాగు సీపంలోని జాతీయ రహదారిపై రైతులు ధర్నాకు దిగి రాస్తారోకో నిర్వహించారు. దీంతో ప్రజలు, దూర ప్రాంతాల నుండి వచ్చి వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా రైతు హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ క్వింటాల్ పత్తికి పదిహేను వేల రూపాయలు కల్పించాలని, లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తలవంచైనా క్వింటాల్ పత్తికి గిట్టుబాటు ధర సాధించుకుంటామని హెచ్చరించారు. పోలీసులు దర్నా చేస్తున్న రైతులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## ఈనెల 9 నుండి డిగ్రీ పరీక్షలు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న రెగ్యులర్ విద్యార్థులకు ఈనెల 9వ తేదీ నుండి మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం కానున్నట్లు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనర్సింహం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారులు ఇప్పటికే టైంటేబుల్ విడుదల చేసినట్లు వారు పేర్కొన్నారు. కావున విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం దిశగా చర్యలు

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

కలెక్టరేట్, ప్రభాతవార్త

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారం దిశగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్‌లో ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని కాసిపేట మండలం కోమటిచేను గ్రామానికి చెందిన రామటెంకి అనూష తాను రిజిస్టర్ కాబడిన ఫిష్ పాండ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో చేపలకు స్నేహ కంపెనీ ఫీడ్ వినియోగించడం జరుగుతుందని, ఖర్చు భారమైనందున రాయితీపై ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలోని పని చేస్తున్న పార్ట్‌టైమ్ కార్మికులకు జీ.ఓ.ఎం.ఎస్.నం.64 ప్రకారం వేతనం పెంచి చెల్లించాలని కోరుతూ పార్ట్‌టైమ్ కార్మికులు అర్జీ సమర్పించారు. జన్నారం మండలం బాదంపల్లి గ్రామానికి చెందిన



గూడెపు లక్ష్మీ తాను బాదంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో గత సంవత్సరాలుగా వంట మనిషిగా పని చేస్తున్నానని, తనను అకారణంగా విధుల నుండి తొలగించారని, తనకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. జైపూర్ మండలం రామారావుపేట గ్రామానికి చెందిన మోతె గౌరిదేవి తన భర్త మృతి చెందినందున ఆయన నిర్వహిస్తున్న టేలాను గత సంవత్సరాలుగా నడిపిస్తూ జీవనోపాధి పొందుతున్నాని, ఇట్టి టేలా శిథిలావస్థకు చేరినందున టేలా నిర్మాణానికి కొద్దిపాటి స్థలాన్ని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం దొనబండ గ్రామానికి చెందిన యెసంత శంకరమ్మ తన భర్త 2021లో కోవిడ్ కారణంగా మృతి చెందాడని, సంబంధిత పరిహారం ఇంత వరకు అందలేదని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన గడ్డం రాజలింగు తనకు గ్రామ శివారులో గల భూమిని అక్కల రాజయ్య అనే అతనికి కౌలుకు ఇవ్వడం జరిగిందని, ఆయన మరణానంతరం అతని కుమారులు కౌలు చేశారని, ప్రస్తుతం ఇట్టి భూమిని తనకు తెలియకుండా వారి పేరిట మార్పు చేసుకున్నారని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతు దరఖాస్తు చేసుకున్నారు. లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామస్థులు తమ గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఆయా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**-జెడ్.పి.టి.సి ఎర్ర చంద్రశేఖర్**

జన్నారం, ప్రభాతవార్త



నేటి తరం విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని జన్నారం జెడ్.పి.టి.సి ఎర్ర చంద్రశేఖర్ అన్నారు. ఈ నెల 3,4వ తేదీన మంచిర్యాలలో జరిగిన జిల్లా స్థాయి ట్రస్మా స్పోర్ట్స్ మీట్‌లో రాఘవేంద్ర లిటిల్ హాన్స్ స్కూల్ విద్యార్థులు జూనియర్ ఖోఖో ఆటలో బాలురు, బాలికల విభాగంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో రాజ్‌కుమార్, చంద్రశేఖర్ నిలిచారు. లాంగ్ జంప్ పోటీలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీలో బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆట పాటల్లోను రాణించి జీవితంలో మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని, అన్ని రంగాల్లో మెళకువలు నేర్చుకుని తన భవిష్యత్‌లో ఎలాంటి పరిస్థితులు వచ్చిన తట్టుకునే విధంగా తయారవుతారు అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పండెంట్ ఎర్ర సంపత్, ప్రిన్సిపల్ ఏ.శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**-శ్రీరాంపూర్ ఏరియా జియం బి.సంజీవ రెడ్డి**

**-అగ్నిమాపక సాధనాల పనితీరుపై సమీక్ష సమావేశం**

నస్పూర్, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి ఏరియాలోని అన్ని గనుల, విభాగాల అధికారులతో అగ్నిమాపక సాధనాల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అన్ని విభాగాల, గనుల అధికారులను గనులలో అగ్నిమాపక సాధనముల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఇటీవల రామగుండంలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై చర్చించి, ఇటువంటి ప్రమాదాలు శ్రీరాంపూర్ ఏరియాలో జరగకుండా తీసుకోవాల్సిన రక్షణ చర్యలై గురించి అవగాహన కల్పించి, రక్షణ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో ఉండాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జియం త్యాగరాజు, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, ఏరియా వర్క్ షాప్, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, ఉపరితల, భూగర్భ గనుల ప్రాజెక్టు ఇంజనీర్లు, పిట్ ఇంజనీర్లు, సేఫ్టీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు మెడికల్ క్యాంపును ప్రారంభించిన లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమం కొరకు లక్షెట్టిపేట పురపాలక సంఘ పరిధిలోని వార్డు నెం.04లో బోయవాడలోని గంగపుత్ర సంఘం ఆఫీస్‌నందు కంటి వెలుగు మెడికల్ క్యాంపును మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ సాయిని సుధాకర్, మోత్కూరి వెంకటస్వామి గౌడ్, జిన్ని వెంకటేష్, మున్సిపల్ మేనేజర్ రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం

**-ఐఎన్టీయుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

నస్పూర్, ప్రభాతవార్త




సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం కాకుండా అన్ని సంఘాలను కలుపుకొని ఐఎన్టీయుసి పోరాడుతుందని ఐఎన్టీయుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలిపారు. సోమవారం నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి సంస్థను కాపాడాలనే ఉద్దేశ్యం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం, రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. అసెంబ్లీలో కేటీఆర్ బొగ్గు గనులు మాకు కావాలని మాట్లాడడం కాకుండా తీర్మాణం చేయాలని, గనులు సింగరేణికి కేటాయించకుంటే ఇక్కడ బొగ్గు తీయనియమని చెప్పాలని, ఏదో నామమాత్రంగా చెప్పడం తగదన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకోవడానికి అన్ని సంఘాలను కలుపుకొని పోతామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి నాయకులు శంకర్ రావు, కంపెల్లి సమ్మయ్య, గరిగె స్వామి, సమ్మ రాజయ్య, రవిశంకర్, తిరుపతి, రామన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## విశ్వబ్రహ్మణ నిరుపేద అమ్మాయికి పెళ్లి బట్టలు 10000 రూపాయల నగదు అందించిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్త సంఘం

మంచిర్యాల, ప్రభాతవార్త:



మంచిర్యాల సూర్యనగర్ విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన తల్లి భాగ్యలక్ష్మికి ముగ్గురు కూతుర్లు ఆఖరి చిన్న అమ్మాయి శివానికి పెళ్లి చేయడం ఇబ్బందిగా ఉన్నదని కళాశ్రీ తెలిపిన వెంటనే మానవతా హృదయంతో స్పందించి విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులకు అమ్మాయి పెళ్లికి బట్టలు, నగదు పదివేల రూపాయలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మడుపు రాంప్రకాష్ మాట్లాడుతూ నిలువ నీడలేని నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపిల్ల పెళ్లి చేయడం కష్టం ఉన్నటువంటి పరిస్థితుల్లో విశ్వబ్రాహ్మణులు సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మడుపు రాంప్రకాష్, గౌరవ అధ్యక్షులు కొత్తూరి రాజయ్య, తల్లి భాగ్యలక్ష్మీ, కూతురు శివాని, తదితర విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నస్పూర్ పట్టణంలో హాత్ సే హాత్ జోడో యాత్ర

నస్పూర్, ప్రభాతవార్త



నస్పూర్ పట్టణంలోని సిసిసి కార్నర్ వద్ద హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ శ్రీకారం చుట్టారు. సోమవారం సిసిసి కార్నర్‌లోని రాజీవ్ గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 22వ వార్డులో పాదయాత్ర చేపట్టి సేవా కార్యక్రమాల గురించి కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడో యాత్రకు మద్దతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ హాత్ సే హాత్ జోడో యాత్ర రెండు నెలలపాటు పాదయాత్రగా కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కొక్కిరాల సురేఖ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ అధ్యక్షుడు బండారి సుధాకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్మిల్ల వేణు, కౌన్సిలర్లు సంధ్యారాణి, సుమతి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీను, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంపత్ రెడ్డి, నాయకులు గెల్లు మల్లేష్, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడెపు శ్యామల, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఖలీద్, గరిగె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా మంచిర్యాల అధ్యక్షుని వివాహ వార్షికోత్సవం

మంచిర్యాల, ప్రభాతవార్త

సోమవారం రోజున ట్రస్మా మంచిర్యాల జిల్లా అధ్యక్షుని 21వ వివాహ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ట్రస్మా నాయకులందరు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొని వార్షికోత్సవ జంటను ఆశీర్వదించడం జరిగింది. ఇలాంటి వార్షికోత్సవాలు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని అందరూ ఆకాంక్షించారు.

# 10వ జాతీయ ఇన్ స్పైర్ ప్రదర్శనలో ప్రతిభ కనబరచాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శన పోటీల్లో కూడా ప్రతిభ కనబరి జిల్లా పేరును ఇనుమడింపజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 9వ జాతీయ ఇన్‌స్పైర్ పోటీల్లో 2020-21కి గాను సత్తా చాటి మరోమార ఉ ఇటీవల నిర్మల్‌లో జరిగిన రాష్ట్ర ప్రదర్శనలో 10వ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రామగిరి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందనాపూర్‌కు చెందిన డి.హర్షిత 9వ తర గతిని పాలానాధికారి కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం సన్మానించి అభినందించారు. సమాజహిత, వినూత్న ఆవిష్కరణల అవసరం ప్రస్తుతం ఎంతైనా ఉందని అన్నారు. నూతన జిల్లా ఆవిర్భావం అలయిన తరువాత గతంలో 6, 7వ, ఇప్పుడు 9వ, 10వ జాతీయ స్థాయి ప్రదర్శనలకు వరుసగా ఎంపికై జిల్లా విద్యార్థులు తమ ప్రతిభతో పెద్దపల్లి పేరును జాతీయ స్థాయిలో ఇనుమడింపజేస్తున్నారని ఈ సందర్భంగా కితాబిచ్చారు. గత నెలలో నాగపూర్‌లో నిర్వహించి 108వ జాతీయ సైన్స్ కాంగ్రెస్ అహ్మదాబాద్‌లో జరిగిన 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్



ప్రదర్శనలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోదావరిఖనికి చెందిన 9వ తరగతి విద్యార్థినీలు బి.హరిప్రియ, అప్సియానా, సుల్తానాలను, గైడ్ టీచర్ పిసునీతలను కూడా ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస్, డిసిఇబి సహాయ కార్యదర్శి ఎం.నరేష్ తదితరులున్నారు.

# ప్రజావాణి ఆర్జీలకు సత్వరమే పరిష్కారం చూపాలి





- జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చే పిర్యాధులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.సోమవారం జిల్లా సమీకృత కార్యలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి అదనపు కలెక్టర్లు సత్యప్రసాద్, ఖీమ్యానాయక్ 19 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఆర్జిలపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి త్వరిగతిన పరిష్కరం చూపాలని సూచించారు.పెండింగ్ ఆర్జీలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష చేసి వచ్చే సోమవారం లోగా అన్నింటికి పరిష్కరించాలని అన్నారు. దరఖాస్తుల పరిష్కరం ప్రగతిపై అర్జీదారులకు లిఖిత పూర్వక సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 33



ఫిర్యాదులు,వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్, ఆర్డీవోలు మాధురి, వినోద్‌కుమార్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి పండుగకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్



**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడలో ఈ నెల 17 నుండి 18 వరకు జరిగే మహాశివరాత్రి జాతరకే దేశం నలుమూలల నుండి తరలివచ్చే వేలాదిమంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. మహాశివరాత్రి జాతర నేపథ్యంలో ఆలయ అధికారులతో కలిసి సోమవారం ఆలయ పరిసరాలను, ధర్మగుండం, శివార్చన జరిగే ప్రదేశం, వీఐపీ పార్కింగ్, జనరల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ప్రదేశాన్ని పరిశీలించి భారీకేడ్‌లను ఏర్పాటు చేయాలని, భారీ సంఖ్యలో వచ్చే వాహనాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్స్, వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. జాతర సందర్భంగా వేములవాడ టౌన్, దేవాలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినవన్నీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి 24/7 పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. భక్తులకు క్యూలైన్స్‌కు సంబంధించి, పార్కింగ్ ప్రదేశాలకు వెళ్ల దారులకు సంబంధించి సూచిక బోర్డులు విస్తృతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్పీ వెంట ఈవో కృష్ణప్రసాద్, వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి, సిఐ వెంకటేష్, ఈఈ రాజేష్, ఆలయ సిబ్బంది, పోలీసు అధికారులు ఉన్నారు.

## మంత్రి కేటీఆర్ ఆశీర్వాదం తీసుకున్న ఉద్యమ నేత పడిగెల రాజు



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమనేత ఎంపీపీ భర్త పడిగెల రాజు తన జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని అసెంబ్లీ ఆవరణలో మంత్రి కేటిఆర్‌కు పూల మొక్క అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ పడిగెల రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండేపల్లి ఎంపిటిసి భర్త బుస్స లింగం తదితరులు ఉన్నారు.

# నేడు ధ్రువీకరణ పత్రాల పరిశీలన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా గ్రూప్ 2, 3, 4లో శిక్షణ కోసం నేడు ధ్రువీకరణ పత్రాల పరిశీలన నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాల నియామకాల కోసం ఎంపిక కాబడిన యువతీ, యువకులకు పెద్ద కల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేపట్టడం జరుగుతుందని, సకాలంలో హాజరు కావాలని సూచించారు.

## రూ.17 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలు

# జీవో జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలకు సొంత భవనం లేకపోవడంతో పాఠశాలను ధర్మపురి మండలం మగ్గిడికి మార్చడం జరిగింది.సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవతో మగ్గిడి గ్రామంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల అబ్‌గ్రేడ్ చేస్తూ రెసిడెన్షియల్ స్కూల్ భవనం (బాలుర),జూనియర్ కాలేజిని గొల్లపల్లి మండలంలో రూ.17 కోట్లతో (సర్వే నం.735) 7 ఎకరాల్లో నూతన భవనం నిర్మాణానికి భూమి కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగింది. రెసిడెన్షియల్ స్కూల్ భవనం (బాలుర),జూనియర్ కాలేజి నిర్మాణానికి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవ తీసుకోవడం పట్ల గొల్లపల్లి మండల పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నూతన కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా భాద్యతలు స్వీకరించిన షేక్ యాస్మిన్ భాషాను సోమవారం పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.ప్రస్తుత జగిత్యాల మున్సిపాలిటీ పరిస్థితులపై కలెక్టర్‌కు వివరించినట్లు వారు తెలిపారు. జగిత్యాల మున్సిపాలిటీపై ప్రత్యేకంగా దృష్టి సారించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఇందులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కల్లెపల్లి దుర్గయ్య, ములస్తం లలిత,నక్క జీవన్,ఆసియా సుల్తానా, అజహార్, కాంగ్రెస్ నాయకులు గాజుల రాజేంధర్, సిరాజుద్దిన్ మన్సూర్ పాల్గొన్నారు.

